


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి గురువారం 13 జనవరి 2022 సంపుటి : 03 సంచిక : 135 పేజీలు : 4 వెల : రూ 3-00


# ఐటీసీ ఫైవ్ స్టార్ హోటల్‌ను ప్రారంభించిన సీఎం జగన్



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం గుంటూరు జిల్లాలో పర్యటించారు. విద్యానగర్‌లోని ఐటీసీ హోటల్స్ ఫైవ్ స్టార్ హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. అభివృద్ధిలో ఐటీసీ ప్రముఖ పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఐటీసీ పలు అవకాశాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. అందులో ఒకటిగా గుంటూరులో ఫైవ్ స్టార్ హోటల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. గుంటూరు నగరంలో ఐటీసీ ఫైవ్ స్టార్ హోటల్‌ను నెలకొల్పడం ఆనందం కలిగిస్తోందని సీఎం చెప్పారు. ఐటీసీ భాగస్వామ్యంతో ముఖ్యంగా వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ముందుకు వెళ్తామని సీఎం జగన్ పేర్కొన్నారు.

# భారత్‌లో కరోనా విలయతాండవం



**తొలిసారిగా రెండు లక్షలకు చేరువలో రోజువారి కేసులు**

**నేడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని వర్చువల్ భేటీ**

**కరోనా కట్టడి చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం**

న్యూఢిల్లీ,జనవరి12(): దేశంలో కరోనా విజృంభిస్తోంది. కేవలం పదిరోజుల్లోనే మహమ్మారి కేసుల సంఖ్య ఏడు నెలల రికార్డును తుడిచిపెట్టేసింది. దేశంలో మొట్టమొదటి సారిగా రోజూవారి కరోనా కేసులు లక్ష మార్క్ దాటి రెండు లక్షలకు చేరువలో నమోదయ్యాయి. ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో కేసులు నమోదవుతుండటంతో.. అంతటా ఆందోళన నెలకొంది. సోమ, మంగళ వారాల్లో కొంతమేర కేసులు తగ్గుముఖం పట్టగా, బుధవారం రోజున కేసులు భారీగా పెరడగంతో మళ్లీ ఆందోళన మొదలైంది. థర్డ్ వేవ్ ప్రభావం స్పష్టంగా నిపుణులు చెబుతున్నారు. 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. 120 జిల్లాల్లో రోజూ 10 శాతం మేర పాజిటివిటీ రేటు నమోదవు తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. మాస్క్ ధరించడం, వ్యాక్సిన్ తీసుకోవడం వంటివి చేయడం వలన కరోనా నుంచి బయటపడొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో నైట్ కర్ఫ్యూను అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం దేశంలోని ముఖ్యమంత్రులతో ప్రధాని బేటీ కానున్నారు. ఒమిక్రాన్ వేరయంట్ కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1,94,720 కేసులు నమోదయ్యాయి. దీంతోపాటు.. ఈ మహమ్మారి కారణంగా గత 24 గంటల్లో 442 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ బుధవారం ఉదయం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. మంగళవారంతో పోల్చుకుంటే.. కేసుల సంఖ్య భారీగా పెరిగింది. ఏకంగా 26,657 (15.8శాతం) కేసులు పెరిగాయి. నిన్న కరోనా నుంచి 60,405 మంది కోలుకున్నారు. ప్రస్తుతం దేశంలో 9,55,319 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా నిన్న కరోనా నుంచి 60,405 మంది బాధితులు కోలుకున్నారు. ప్రస్తుతం దేశంలో పాజిటివ్ రేటు 11.05 శాతానికి పెరిగినట్లు కేంద్రం వెల్లడించింది. ఇదిలాఉంటే దేశంలో ఒమిక్రాన్ కేసుల సంఖ్య కూడా భారీగా పెరుగుతోంది. ఇప్పటివరకు దేశంలో 4,868 మందికి ఒమిక్రాన్ వేరియంట్ సోకింది. తాజాగా నమోదైన గణాంకాల ప్రకారం.. మొత్తం కరోనా కేసుల సంఖ్య 3,60,70,510 కి చేరింది. కోలుకున్న వారి సంఖ్య 3,46,30,536 కి చేరినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటివరకు ఈ మహమ్మారితో 4,84,655 మంది ప్రాణాలు కోల్పోయారు. అంతేకాదు, దేశంలో పాజిటివిటీ రేటు పది శాతం దాటిపోయింది. తాజా గణాంకాల ప్రకారం దేశంలో పాజిటివిటీ రేటు 11.05 శాతంగా ఉంది. ప్రస్తుతం దేశంలో 9,55,319 యాక్టీవ్ కేసులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. గడిచిన 24 గంటల్లో కరోనాతో 442 మంది మృతి చెందగా, 60,405 మంది కోలుకున్నట్టు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్‌లో పేర్కొన్నది. దేశంలో మొత్తం 4,868 ఒమిక్రాన్ కేసులు నమోదైనట్టు కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. ఇదిలావుంటే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి కొవిడ్ పాజిటివ్ వచ్చింది. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్లో వెల్లడించారు. 'తేలికపాటి లక్షణాలతో కోవిడ్ పాజిటివ్ అని తేలింది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ హోమ్ క్వారంటైన్‌లో ఉన్నాను. ఇటీవల నన్ను కలిసిన వారు వెంటనే కొవిడ్ టెస్టులు చేయించుకుని క్వారంటైన్ లో ఉండగలరు'అని ట్వీట్ చేశారు. గతేడాది సెప్టెంబర్‌లో కూడా గడ్కరీకి కొవిడ్ పాజిటివ్‌గా తేలింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీహార్ సీఎం నితీష్ కుమార్, కర్ణాటక సీఎం బసవరాజ్ బొమ్మై తమకు పాజిటివ్ వచ్చినట్లు ఇప్పటికే ప్రకటించారు.

# వివేకానందుని మార్గం అందరికీ ఆదర్శం: సీఎం జగన్



అమరావతి: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. 'అత్యున్నత లక్ష్యానికి జీవితాన్నంతా ధారపోయమని సందేశాన్నిచ్చిన సంస్కరణవాది, విశ్వమానవుడు వివేకానందుని జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి. దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన వివేకానందుని మార్గం అందరికీ ఆదర్శం' అని సీఎం జగన్ ట్వీట్ చేశారు. యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఎం జగన్ యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# షర్మిల పార్టీ రిజిస్టర్ కాలేదు

**ఇతర పేర్లు ప్రతిపాదించాలని సూచించాం**

**అన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు పరిశీలనలో ఉంది**

**స.హ. దరఖాస్తుకు భారత ఎన్నికల కమిషన్ స్పష్టం**



హైదరాబాద్ /కర్నూలు ,జనవరి 12 తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ షర్మిల పెట్టిన వైయస్సార్ తెలంగాణ పార్టీని రిజిస్ట్రేషన్ చేయలేదని భారత ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది .అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం మేరకు షర్మిల పార్టీ రిజిస్ట్రేషన్ నునిలుపుదల చేసినట్లు వెల్లడించింది .అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మహబూబ్ బాషా సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచారానికి భారత ఎన్నికల సంఘం ఈమేరకు రాతపూర్వకంగా సమాధానమిచ్చి నట్లు ఆ పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ మీడియా కు తెలిపారు. వైయస్ షర్మిల పార్టీని రిజిష్టర్ చేయలేదని, మరికొన్ని ఇతర పేర్లు సూచించాలని షర్మిలకు లేఖ కూడా రాసినట్లు ఎన్నికల సంఘం తెలిపింద నీ చెప్పారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ పేరు తమ పార్టీ పేరును పోలి ఉందంటూ, ఆ పార్టీ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని అన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారత ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ,సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రస్తుతం ఈకేసు విచారణలో ఉంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలోనూ వైయుస్ షర్మిల స్థాపించతలపెట్టిన వైయస్సార్ తెలంగాణ పార్టీ కూడా తమ పార్టీ పేరును పోలి ఉందంటూ అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం తెలుపుతూ భారత ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం షర్మిల పార్టీ రిజిస్ట్రేషన్ నిలుపుదల చేసినట్లు వెల్లడించింది .వైయస్ షర్మిల కు మరికొన్ని ఇతర పేర్లు సూచించాలని ఈ నెల 3 వ తేదీన లేఖ రాసినట్లు ఎన్నికల సంఘం మహబూబ్ బాషా కు వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపింది. దీంతో వైయస్ షర్మిల అభిమానులు షాక్ కు గురయ్యారు. ఇప్పటికే వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పేరుతో షర్మిల కార్యక్రమాలను సైతం మొదలుపెట్టారు. కాగా భారత ఎన్నికల సంఘం పంపిన లేఖతో వైఎస్ షర్మిల అభిమానులు నిరాశకు గురవుతున్నారు. షర్మిలకు కు వైయస్సార్ పేరుతోనే పార్టీ కావాలంటే మహబూబ్ బాషా తో రాజీ కావడం తప్ప ఇతర మార్గం కనిపించడం లేదు .లేకపోతే వైఎస్ఆర్ పేరు లేకుండా వేరే పేరు పెట్టుకోవడం ఆమెకు ప్రత్యామ్నాయంగా మిగిలింది.కాగా 2 తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ పేరుతో భారత ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయిన ఏకైక పార్టీ అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని మహబూబ్బాషా, అబ్దుల్ సత్తార్ వెల్లడించారు. నిజమైన వైఎస్ఆర్ అభిమానులు పార్టీ అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని వారు స్పష్టం చేశారు.

# సజ్జల అండతో కాకాణి చెలరేగిపోతున్నారు : సోమిరెడ్డి

నెల్లూరు : సజ్జల రామకృష్ణారెడ్డి అండతో సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి చెలరేగిపోతున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కాకాణి భూముల స్కాంతో పాటు లిక్కర్, టోల్ గేట్ వంటి అనేక మాఫియాల్లో ఉన్నారన్నారు. చిల్లకూరు మండలంలో భూ అక్రమాలపై గూడూరు ఆర్డీవో పోలీసులకి ఫిర్యాదు చేశారన్నారు. సర్వేపల్లిలో జరిగిన వాటిని ఎందుకు పట్టించుకోవడం లేదని సోమిరెడ్డి ప్రశ్నించారు. భూస్కాం మొత్తంలో కాకాణి ముఠానే ఉందన్నారు. జిల్లా అధికారులకి చర్యలు తీసుకునే దమ్ములేదని.. లోకాయుక్త అడిగితే, స్వయానా జిల్లా కలెక్టర్ అన్నీ వాస్తవమేనని నివేదిక ఇచ్చారని సోమిరెడ్డి పేర్కొన్నారు.



# ఆళ్లగడ్డ లో ఘనంగా వివేకానంద జయంతి ఉత్సవాలు

ఆళ్లగడ్డ:: (విభారె న్యూస్ ):: ఆళ్లగడ్డ పట్టణంలో స్వామి వివేకానంద 159 వ జన్మదిన సందర్భంగా స్వామి వివేకానంద విశ్వమానవ సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అవుల పుల్లారెడ్డి సేవా సమితి కార్యాలయం నుండి ఊరేగింపుగా నాలుగు రోడ్ల కూడలి మీదుగా ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ వరకు సాగిన ఈ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వివేకానందుని వేషధారణలో చిన్నారులు సందడి చేస్తూ చూపరులను ఆకర్షించారు.సుధాకర్ రావు మరియు రామకృష్ణ గార్లు యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆతిధులుగా ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి అధ్యక్షులు, "విభారె" దినపత్రిక సంపాదకులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్,సబ్ జైల్ సబ్ ఇన్స్పెక్టర్ అజ్గర్ హుస్సేన్,డాక్టర్. ఉమాదేవి, వివేకానంద విశ్వమానవ సేవా సమితి అధ్యక్షులు శివప్రసాద్ మరియు సేవా సమితి సభ్యులు యువకులు పాల్గొన్నారు.



# క్యాబినెట్..విస్తరణకు బ్రేక్..

విజయవాడ, జనవరి 12, (న్యూస్ పల్స్)జగన్ తన మంత్రి వర్గాన్ని విస్తరించే అవకాశాలు కన్పించడం లేదు. మంత్రి వర్గ విస్తరణకు రెండున్నరేళ్లు అనింది మూడేళు కావస్తుంది. మూడేళ్ల కాలం పూర్తయినా జగన్ మంత్రివర్గాన్ని విస్తరించే అవకాశాలు లేవన్నది పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఇప్పుడున్న కేబినెట్ డిస్ట్రబ్ చేయడం ఇష్టం లేని జగన్ విస్తరణ ఆలోచనను విరమించుకున్నారని ముఖ్యనేతలు సయితం అంగీకరిస్తున్నారు. సంక్రాతి తర్వాత విస్తరణ ఉండవచ్చని తొలుత అనుకున్నా ఆ యోచనను విరమించుకున్నారట. ప్రధానంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదు. సంక్షేమ పథకాలతోనే ఇంతవరకూ నెట్టుకొస్తున్నారు. అప్పులు చేసి మరీ పథకాలను అమలు చేస్తున్నారు. అభివృద్ధి పనులను ఆమడదూరం పెట్టేశారు. చేయాలన్నా నిధులు లేవు. మరో వైపు ఉద్యోగుల డిమాండ్లు, కేంద్రంలో బీజేపీ సహకారం కొరవడటం వంటి అంశాలు విస్తరణకు అడ్డంగా మారాయంటున్నారు. ఇప్పుడు మార్చినా కొత్తగా వచ్చే వారు ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకునే సరికి ఆరు నెలలు పడుతుంది. ఇప్పుడున్న మంత్రులు అవగాహనతో విపక్షాలకు కౌంటర్లు ఇస్తున్నారు. అందుకే ఈ టీమ్ నే కొంతకాలం కొనసాగిస్తే బెటర్ అని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి వచ్చే ఏడాది జనవరి లో మంత్రి వర్గ విస్తరణ చేయాలని జగన్ భావించారు. అందుకే ఆరోపణలున్న కొందరు మంత్రులను కేబినెట్ లో కంటిన్యూ చేస్తున్నారు. వాస్తవానికి ఇద్దరు మంత్రులను కేబినెట్ నుంచి ఎప్పుడో తప్పించాల్సి ఉంది. అయితే వారిని తప్పిస్తే పార్టీకి చెడ్డపేరు వస్తుందని భావించిన జగన్ వారిని కొనసాగిస్తున్నారని, విస్తరణలో వారిని లేపేయొచ్చని భావించారట. వారిని మాత్రం.... కానీ విస్తరణ ఆలస్యం అవుతుండటంతో కొందరు మంత్రులను తొలగిస్తే ఎలా ఉంటుందన్న దానిపై కూడా జగన్ ఆలోచనలో ఉన్నారట. ముఖ్యంగా రాయలసీమ కు చెందిన ఇద్దరు, ఉత్తరాంధ్ర కు చెందిన ఒకరు, కోస్తాంధ్ర జిల్లాలకు చెందిన మరొక మంత్రిని తప్పించి కొత్త వారిని తీసుకుని ఈ కేబినెట్ ను కంటిన్యూ చేస్తే ఎలా ఉంటుందన్న దానిపై కూడా జగన్ సమాలోచనలను జరుపుతున్నట్లు తెలిసింది.

# తెలుగు ప్రజలకు సీఎం జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు



తాడేపల్లి: మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే సీఎం జగన్ సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు.'మనవైన అచ్చ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు, సొంత గ్రామాలమీద మమకారానికి.. రైతులకు, వ్యవసాయానికి మనమంతా ఇచ్చే గౌరవానికి, తెలుగువారికంటూ ప్రత్యేకమైన కళలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని సీఎం జగన్ అన్నారు. భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తన లు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్లు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకువచ్చాయని.. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలి' అని సీఎం వైఎస్ జగన్ అభిలషించారు.

# సంపాదకీయం

గురువారం 13 జనవరి 2022

## కరోనాతో ఆగిన జనగణన... మళ్లీ ఎప్పుడో

ఈసారి కుల ప్రాతిపదికన జనగణన జరపాలని వివిధ రాజకీయ పార్టీలతోపాటు బీసీ కులాలు సైతం గట్టిగా డిమాండ్ చేస్తున్న తరుణంలో మొత్తంగా జనగణన ప్రక్రియకే గండికొడుతున్నారన్న కథనాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. వాస్తవానికి జనాభా లెక్కల సేకరణకు సంబంధించిన నోటిఫికేషన్ పద్ధతి ప్రకారం 2019 మార్చిలో విడుదలైంది. 2020 ఏప్రిల్? సెప్టెంబర్‌ల మధ్య తొలి దశలో ఇళ్లు, కట్టడాలు, కుటుంబాలకు సంబంధించిన లెక్కల సమీకరణ... నిరుడు ఫిబ్రవరి 9నుంచి రెండో దశ లో జనాభా లెక్కింపు, భాష, మత, విద్య, ఆర్థిక అంశాలతోపాటు వలసలు, సంతాన సాఫల్యత, విడాకులు, సహజీవనాలు వగైరా వివరాల సేకరణ ప్రారంభం కావాలని అందులో నిర్దే శించారు. కానీ ఈలోగా కరోనా విరుచుకుపడటంతో ఇదంతా వాయిదా పడింది. 2020 నవంబర్ మొదలుకొని క్రమేపీ సాధారణ పరిస్థితులు ఏర్పడ్డం మొదలైంది. ఎన్నికలు, మతపరమైన ఉత్స వాలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలన్నీ నిరుడు యధావిధిగానే జరిగాయి. కానీ జనగణనను మాత్రం ఆపేశారు. 2021?22 మధ్య జనగణన తొలి దశ ఉంటుందనీ, 2023?24 మధ్య రెండో దశ ఉంటుందనీ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం చెప్పింది. ఫోన్ ద్వారా వివరాలు సేకరించే ఆలోచన చేస్తున్నారని వార్తలు వచ్చాయి. కానీ ఇంతవరకూ మళ్లీ దానిపై ఉలుకూ పలుకూ లేదు. ప్రభుత్వాలు వేసే ప్రతి అడుగుకూ జనగణనలో వెలువడే డేటా ఎంత ప్రాణప్రదమో చెప్పన వసరం లేదు. పేదరిక నిర్మూలన పథకాల అమలుకూ, మౌలిక వసతుల పరికల్పనకూ, విద్య, ఆరోగ్య రంగాల పటిష్టతకూ, ఆహారభద్రతకూ ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకోవాలన్నా జనగణన కీలకం. అందులో వెలువడే డేటా లేకుండా అవి పకడ్బందీ వ్యూహాలను రూపొందించడం, వాటిని పట్టాలెక్కించడం అసాధ్యం. జనాభా లెక్కల స్థూల వివరాలు వెనువెంటనే వెల్లడైనా వివిధ రంగాలకు సంబంధించిన సమస్త గణాంకాలూ అనంతరకాలంలో అంచెలంచెలుగా బయటి కొస్తుంటాయి.సాధారణ ప్రజానీకం జీవనం ఎలావుందో తెలియలన్నా... వారి మౌలిక అవసరాలు తీర్చడానికి అమలవుతున్న చర్యల ఫలితాలు అవగాహన కావాలన్నా... మత, భాషా ప్రాతిపదికన మైనారిటీలుగా ఉన్నవారి స్థితిగతులు అర్థం కావాలన్నా... లోటుపాట్ల సవరణకు ఏం చేయాలో ప్రభుత్వాలు సమీక్షించాలన్నా జనగణనే దిక్కు. విధాన రూపకల్పనకూ, బడ్జెట్ కేటాయింపులకూ, పాలనా వ్యవస్థ పటిష్టతకూ జనగణనలో వెల్లడయ్యే డేటా ఉపయోగపడుతుంది. నియోజకవర్గాల పునర్విభజన, ఎస్సీ, ఎస్టీ స్థానాల ఖరారు తదితర అంశాలు సరేసరి. మన దేశంలో 1881లో ప్రారంభించాక ఎప్పుడూ జనగణన ఆగలేదు. ఎన్ని అవాంతరాలొచ్చినా పదేళ్లకోసారి అది క్రమం తప్పకుండా సాగుతూనే ఉంది. అలాగని దానిపై వివాదాలు లేకపోలేదు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించే ఎన్యూమరేటర్లు నిర్దుష్టమైన సమాచారాన్ని సేకరించడంలో విఫలమవుతున్నారని నిపుణుల వాదన. ఎన్యూమరేటర్లకు తగిన శిక్షణ లేకుండా, డేటా సేకరణ వెనకుండే పరమార్థాన్ని వివరించకుండా రంగంలోకి దించడం వల్ల వారు ఇష్టాను సారం కాగితాలు నింపడం మినహా మరేమీ చేయటంలేదని 2011 జనాభా లెక్కల సేకరణ సమయంలో ఆరోపణలు వెల్లువెత్తాయి.అంతక్రితం దశాబ్దాల్లోనూ ఇదే వరస. కొన్ని చోట్లయితే ఎన్యూమరేటర్ల జాడలేదంటూ జనమే ఫిర్యాదులు చేశారు. వీటన్నిటినీ సరిచేసి పకడ్బందీ జనగణనకు చర్యలు తీసుకోవాల్సిందిపోయి, మొత్తంగా ఆ ప్రక్రియనే అనిశ్చితిలో పడేయటంగ్భ్రాంతి కలిగిస్తోంది. ప్రజలకు సంబంధించిన డేటా లేనప్పుడు ఏమవుతుందో చెప్పడానికి ఇటీవల ఆర్థికవేత్తలు జీన్ డ్రీజ్, రీతికా ఖేరాలు లేవనెత్తిన అంశాలే రుజువు. 2011 లెక్కల ప్రకారం దేశ జనాభా 121 కోట్లు. దాని ప్రకారం ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా 80 కోట్లమంది నిరుపేదలకు ప్రభుత్వాలు సబ్సిడీ బియ్యం, ఇతర సరుకులు అందిస్తున్నాయి.దేశ జనాభా దాదాపు 137 కోట్లకు చేరివుండొచ్చని 2020లో అంచనావేశారు. ఆ లెక్కన మొత్తంగా 92 కోట్ల మందికి పీడీఎస్ అమలు కావాలి. కానీ ఇప్పటికీ 2011 జనాభా లెక్కలను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోవడంవల్ల 12 కోట్లమందికి పీడీఎస్ సరుకులు అందుబాటులోకి రావడంలేదని వారిద్దరూ తేల్చారు. కరోనా కారణంగా ప్రబలిన నిరుద్యోగిత ఈ సంఖ్యను మరింత పెంచివుండొచ్చు. దానికి తగినట్టు తమ రాష్ట్రాలకు అదనపు కోటా కావాలని రాష్ట్రాలు అడగాలన్నా, కేంద్రం ఇవ్వాలన్నా జనగణన డేటా ఉంటే తప్ప అసాధ్యం. ఆమధ్య కేంద్ర ఆహార శాఖ కార్యదర్శే ఈ మాటన్నారు. మనకు ఆధార్ డేటా ఎటూ ఉంది కదా అని కొందరు వాదిస్తున్నారు. అలాగే అంగన్‌వాడీ వంటిచోట్ల గర్భిణుల, శిశువుల వివరాలు నమోదు చేస్తారు. కానీ ఆ గణాంకాలు సమగ్ర చిత్రాన్ని ఆవిష్కరించే అవకాశం ఎంతమాత్రమూ లేదు. కరోనా విరుచుకుపడటం, అది ఒమిక్రాన్ రూపంలో శరవేగంగా విస్తరిస్తుండటం వాస్తవమే. కానీ మన పొరుగునున్న చైనా 2020 నవంబర్?డిసెంబర్ మధ్య జనగణన పూర్తి చేసుకుంది. స్థూల వివరాలను నిరుడు మే నెలలో ప్రకటించింది. అమెరికా సైతం ఆన్‌లైన్, ఫోన్?ఇన్ మార్గాల్లో 2020లో ఈ క్రతువు పూర్తిచేసింది. నిరుడు ఆగస్టులో అది డేటా కూడా విడుదల చేసింది. కానీ మనం మాత్రం ఇతరత్రా కార్యకలాపాలన్నీ యధావిధిగా సాగించుకుంటూ జనగణనను మాత్రం నిర్లక్ష్యం చేశాం.

## పర్యాటకులపై అలల దాడి.. గాల్లో కలుస్తున్న ప్రాణాలు

విశాఖపట్టణం, జనవరి 12, (న్యూస్ పల్స్)బీచ్ కనిపిస్తే చాలు అలలతో ఆటాడుకోవాలనుకుంటారు. కానీ కొన్ని రాకాసి అలలు బీచ్‌కి వచ్చి సముద్రంలో సరదాగా దిగేవారిని తమతో లోపలికి తీసుకెళుతున్నాయి. తాజాగా విశాఖ సాగర తీరం ప్రమాదాలకు నెలవుగా మారుతోంది. ఆకర్షించే అలల వెనుక రాకాసి కెరటాలు కోరలు చాస్తున్నాయని ఎవరూ ఆలోచించడం లేదు. ఆదమరిస్తే ప్రాణాలు గాల్లో కలిసిపోతాయని అర్థం అయ్యేలోపే ప్రమాదం పొంచి వుంటోంది. ఆపదలో చిక్కుకున్న వారిని కాపాడే నాథుడే కరువైపోతున్నాడు. బీచ్‌పై అవగాహన లేకపోవడమే ప్రమాదాలకు కారణమవుతోంది.విశాఖ నగరానికి మణిహారంగా భావించే సముద్ర తీరం మృత్యుకుహారంగా మారుతోంది. యారాడ బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు సముద్రతీరం సుమారు 32 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. యారాడ, కోస్టల్‌బ్యాటరీ, ఆర్కే బీచ్, తెన్నేటిపార్కు, జోడుగుళ్లపాలెం, రుషికొండ, భీమిలి వంటి ప్రాంతాల్లో నిత్యం వేలాది మంది స్నానాలకు సముద్రంలో దిగుతుంటారు. నగరానికి వచ్చిన పర్యాటకులు, సందర్శకులు ఎవరైనా సరే ముందుగా బీచ్‌కు వెళ్లి ఆహ్లాదంగా గడపాలని చూస్తుంటారు. బీచ్‌కు వెళ్లిన తర్వాత ఒడ్డున కూర్చోగానే ఎగసిపడుతున్న కెరటాలను చూసి తన్మయత్వానికి గురై..సముద్రంలోకి దిగుతుంటారు.అంతే.. వారు మళ్ళీ ప్రాణాలతో తిరిగి రావడం లేదు.విశాఖలో బీచ్‌ను సందర్శించేవారి సంఖ్య నానాటికీ పెరుగుతూ వస్తోంది. దానికి తగ్గట్టుగా వసతులు కల్పించడం లేదు అధికారులు. రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ఏటా పదుల సంఖ్యలో సందర్శకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోతున్నారు. బీచ్‌ను అభివృద్ధి చేయడంతోపాటు పర్యాటకులకు అవసరమైన భద్రత, ఇతర సదుపాయాలను కల్పించాల్సిన పోలీస్, జీవీఎంసీ, పర్యాటక శాఖాధికారుల నిర్లక్ష్యం, సమన్వయలోపం కారణంగా బీచ్ అంటే మృత్యుకుహారంగా మారుతోందని అంటున్నారు.బీచ్‌లో ఎక్కడ ప్రమాదం పొంచి ఉంది. ఎంత దూరం వరకూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలనే వాటిపై అధికారులు ఆలోచించడం లేదు. బీచ్ స్వభావంపై పర్యాటకులకు అవగాహన కలిగేలా ప్రతీచోటా దీనికి సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంచాలి. గతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ తర్వాత కాలంలో నిర్వహణ లేకపోవడంతో చాలా వరకూ కనుమరుగైపోయాయి. బీచ్‌లో మరణాలను తగ్గించడంతోపాటు ఆపదలో చిక్కుకున్న వారిని సకాలంలో గుర్తించి సహాయ చర్యలు అందించేందుకు వాచ్ టవర్ ఏర్పాటు చేయాలని కొన్నేళ్ల కిందట ప్రతిపాదనలు రూపొందించారు. ఈ వాచ్ టవర్‌పై నిత్యం ఇద్దరు పోలీసులు పహారా కాయడంతోపాటు వారికి బైనాక్యులర్స్, సముద్రంలో ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని రక్షించేందుకు సిబ్బందికి స్విమ్ సూట్ లాంటి పరికరాలను అందించాలి.ఇలాంటివి ఇంకా ప్రతిపాదనల దశలోనే ఉండిపోయాయి. దీనిపై పోలీసులు పలుమార్లు ప్రస్తావించినా జీవీఎంసీ నుంచి స్పందన లేకపోవడంతో మిన్నకుండిపోయారు. లైఫ్‌జాకెట్లు లాంటివి అందుబాటులో ఉంటే ప్రమాదంలో చిక్కుకున్నవారిని గుర్తించి సమీపంలో ఉన్నవారు వాటి సాయంతో రక్షించేందుకు వీలుంటుంది. తీరం పొడవునా ప్రతి 15 మీటర్ల దూరానికి

ఒక లైఫ్ గార్డును ఏర్పాటు చేయాలి. దీనివల్ల సమీపంలో ఎవరైనా ప్రమాదంలో చిక్కుకుంటే వెంటనే స్పందించి వారిని రక్షించేందుకు వీలుంటుంది. పర్యాటక రంగానికి బీచ్ అత్యంత కీలకమైంది. బీచ్‌కు వచ్చే పర్యాటకుల భద్రత కోసం 'బీచ్ పోలీసు' పేరుతో పర్యాటకశాఖ కొత్త విభాగం ఏర్పాటుకు ప్రతిపాదించింది. కొంతమంది గజ ఈతగాళ్లను బీచ్ పొడవునా నియమించి వారికి జీతభత్యాలు, రక్షించేందుకు అవసరమైన అత్యాధునిక పరికరాలను ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తంచేసింది. ఐతే ఏళ్లు గడుస్తున్నా దీనిపై పురోగతి మాత్రం కనిపించడంలేదు.తీరం దిశగా వచ్చే కెరటంలో మధ్య భాగం తిరిగి వెనక్కి వెళ్లే సమయంలో ఏర్పడే తీవ్రతను రిప్ కరెంట్ అంటారు. కెరటం మధ్య భాగంలో ఉండే వ్యక్తి రిప్ తీవ్రతకు గురై కెరటంతోపాటు సముద్రం లోపలికి వెళ్లిపోతాడు. ఇలాంటి సమయంలో ప్రమాదం నుంచి బయట పడాలంటే?వెనక్కి వెళ్లే కెరటంతోపాటు నిటారుగా ఈదకూడదు. దీనికి బదులు కుడి, లేదా ఎడమ వైపునకు వెళ్లే విధంగా ప్రయత్నించాలి. అప్పుడే సురక్షితంగా బయటపడతారు. లేకపోతే కెరటం వెనక్కి వెళ్లే క్రమంలో దాంతోపాటు లోపలికి వెళ్లిపోయే ప్రమాదం ఉందంటున్నారు. అమావాస్య-పౌర్ణమి నాడు ఇలాంటి అలలు ఎక్కువగా వస్తుంటాయి. అందుకే విశాఖ సాగర తీరం స్నానాలకు..ఎంజాయ్ చెయ్యడానికి ప్రమాదమని తేల్చారు నిపుణులు.

## తూర్పులో ఇక ఆదిరెడ్డి హవానే

రాజమండ్రి, జనవరి 12, (న్యూస్ పల్స్)తూర్పుగోదావరి జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన రాజమహేంద్రవరం టీడీపీ రాజకీయం ఆసక్తిగా మారుతోంది. ఇక్కడ గత కొన్నేళ్ల నుంచి రాజకీయాలు చేసుకుంటూ వస్తోన్న నేతలకు జూనియర్ నేత చెక్ పెట్టేదిశగా చాపకింద నీరులా పావులు కదుపుతూ దూసుకుపోతున్నారు. గత ఎన్నికల్లో ఏపీలో టీడీపీ చిత్తుగా ఓడినా రాజమహేంద్రవరం సిటీ, రూరల్ రెండు నియోజక వర్గాల్లోనూ టీడీపీ విజయం సాధించింది. సిటీ నుంచి ఆదిరెడ్డి అప్పారావు కోడలు ఆదిరెడ్డి భవానీ విజయం సాధిస్తే, రూరల్ నుంచి సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి గెలిచారు. ఒకే పార్టీలో ఉన్నా ఈ రెండు వర్గాల నేతల మధ్య ఎప్పుడూ పొసగదు. అధికారంలో ఉనప్పటి నుంచే వారి మధ్య సంబంధాలు ఎడమొఖం.. పెడమొఖంగా ఉన్నాయి.ఇప్పుడు టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నా వీరి మధ్య ఏ మాత్రం సఖ్యత లేదు.ఆదిరెడ్డి పార్టీలు మారి తిరిగి టీడీపీలోకి వచ్చారు. గత ఎన్నికల్లో సిటీ నుంచి ఆదిరెడ్డి అప్పారావు తనయుడు వాసు పోటీ చేయాల్సి ఉన్నా.. చంద్రబాబు మహిళా కోటాలో వాసు భార్య భవానీకి సీటు ఇవ్వగా.. ఆమె జగన్ ప్రభంజనంలోనూ ఏకంగా 30 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇటు రూరల్ లో ముక్కోణపు పోటీ కలిసి వచ్చి బుచ్చయ్య గెలిచారు. టీడీపీ అధికారంలో ఉండగా మంత్రి పదవి రాలేదని రుసరుసలాడిన ఆయన్ను చంద్రబాబు ప్రతిపక్షంగా ఉండగా గుర్తిస్తున్నారు. బుచ్చయ్య ప్రస్తుతం రూరల్ ఎమ్మెల్యేగా ఉన్నా.. ఆయన గతంలో సిటీ ఎమ్మెల్యేగా ఐదుసార్లు పని చేయడంతో ఆయనకు రెండు చోట్లా బలమైన అనుచరవర్గం ఉంది.భవానీ ఎప్పుడు అయితే సిటీ ఎమ్మెల్యే అయ్యారో అప్పటి నుంచే ఆదిరెడ్డి వాసు నగరంలో తన వర్గాన్ని స్ట్రాంగ్ చేసుకుంటూ వస్తున్నారు. బుచ్చయ్య వర్గాన్ని పూర్తిగా సైడ్ చేస్తోన్నారు. ఇటు సిటీలో మంచి వర్గం ఉన్న బుచ్చయ్య సైతం తన వర్గాన్ని పక్కన పెడితే తాను ఎక్కడ డౌన్ అవుతానో అని ఆయన కూడా ఆదిరెడ్డి వర్గంతో ఢీ అంటే ఢీ అంటున్నారు. ఇటీవల బుచ్చయ్యను పొలిట్ బ్యూరోలోకి తీసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేతలు అంతా బుచ్చయ్యను అభినందించారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడుతూ ఈ వయస్సులో కూడా ఎంతో యాక్టివ్‌గా ఉన్నందుకు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు నేతలు సూచించారు. అయితే ఆదిరెడ్డి ఫ్యామిలీతో పాటు వీళ్ల వర్గం మాత్రం అటు వైపు కన్నెత్తి కూడా చూడలేదట.బుచ్చయ్య వర్గాన్ని పూర్తిగా సైడ్ చేస్తూ సిటీని గ్రిప్‌లోకి తెచ్చుకుంటోన్న వాసు ఇక్కడ ఉన్న గత రెండు దశాబ్దాలుగా యాక్టివ్‌గా ఉన్న మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్ వర్గాన్ని కూడా పూర్తిగా తన కంట్రోల్ లోకి తెచ్చుకుంటోన్న పరిస్థితి. మురళీ మోహన్ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఎంపీగా ఓడిన ఆయన కోడలు రూపాదేవి సైతం యాక్టివ్‌గా లేకపోవడంతో మాగంటి వర్గం సైతం సిటీ నియోజకవర్గంలో తమ భవిష్యత్తు కోసం ఆదిరెడ్డికి దగ్గరవ్వక తప్పని పరిస్థితి. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు రావాలన్నా.. ఇతర పనులు జరగాలన్నా ఆదిరెడ్డే ఇప్పుడు వాళ్లకు దిక్కు. దీంతో వాళ్లను కూడా ఆదిరెడ్డి ఏదోలా తన వైపునకు తిప్పుకుంటున్నారు. చివరకు ఆదిరెడ్డి దూకుడు మరీ ఎక్కువగా ఉండడంతో బుచ్చయ్య సైతం ఏం చేయాలో తెలియక.. ఇటీవల తన రాజకీయ వారసుడిగా తన సోదరుడి కుమారుడిని తెరమీదకు తీసుకు వస్తోన్న పరిస్థితి. ఏదేమైనా రాజమండ్రి సిటీలో ఆదిరెడ్డి వాసు చకచకా చాపకింద స్కెచ్‌లు వేస్తూ దూసుకుపోతున్నది నిజం.

## గోదావరి జిల్లాల్లో కాలుదువ్వుతున్న కోళ్ళు



కాకినాడ, జనవరి 12, (న్యూస్ పల్స్)సంక్రాంతి వచ్చిందంటే ఉభయ గోదావరి జిల్లాల్లో కోళ్లు కాళ్లు దువ్వుతాయ్. ఇది కొందరికి సంప్రదాయం. మరికొందరికి పండుగ పూట వినోదం.. ఇంకొందరికి దండిగా ఆదాయం సమకూరే మార్గం. ఆనవాయితీ ముసుగులో ఇదే వేదికగా ఇతర జూదాలకు దిగుతున్నారు.ఏటా సంక్రాంతికి కోట్లలో చేతులు మారుతుండడం రివాజుగా మారుతోంది. అడ్డుకుంటామని పోలీసులు అంటుంటే..ఆడించి తీరుతామని నిర్వాహకులు తేల్చి చెబుతున్నారు. సవాళ్లు..ప్రతి సవాళ్ల మధ్య రెండు జిల్లాల్లో సంక్రాంతి కోడి పందాలపై ఉత్కంఠ నెలకొంది.తెలుగు లోగిళ్లలో పెద్ద పండగ సంక్రాంతి. ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాల్లో సంబరాలు మొదలయ్యాయి. మూడు రోజులు ఘనంగా జరుపుకునే ఈ పండగ సంస్కృతి, సంప్రదాయాలకు నెలవు. సంక్రాంతి రోజుల్లో గోదావరి జిల్లాల్లో కోడి పందాలు జోరుగా సాగుతుంటాయి. పందెంరాయుళ్లు కోళ్లకు కత్తులు కట్టి బరిలో దింపడానికి ఇప్పటికే రెడీ అయిపోయారు. సర్కారు హెచ్చరిస్తున్నా..న్యాయస్థానాలు వద్దని వారిస్తున్నా..పోలీసులు కేసులు పెడుతున్నా..పెడచెవిన పెడుతున్నారు పందెంరాయుళ్లు. ఉభయ గోదావరి జిల్లాల్లో కోడి పందాలకు బరులు సిద్ధం అయ్యాయి. రెండు జిల్లాల్లో సంక్రాంతికి బెట్టింగ్ బంగార్రాజులు కోళ్లతో రెడీ అయిపోయారు. రెండు జిల్లాల పోలీసులు మాత్రం పందెంరాయుళ్లపై కన్నెర్రజేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందాలను జరగనివ్వబోమని వార్నింగ్ ఇస్తున్నారు పోలీసులు.ఖాళీ స్థలాల్లో కోళ్లను పందాలకు సిద్ధం చేస్తున్నారు నిర్వాహకులు. కోనసీమలోని ఐ.పోలవరం, ముమ్మిడివరం, కాట్రేనికోన, వల్లంకుర్రు మండలాల్లో సంప్రదాయం ముసుగులో కోడి పందాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్దాపురం, కాకినాడ రూరల్, పిఠాపురం, కిర్లంపూడి, మల్లిశాల, జగ్గంపేట ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కోడి పందాలు నిర్వహిస్తుంటారు. మరోవైపు పండగలకు ఇతర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుంచి చుట్టాలు, స్నేహితుల పేరుతో జిల్లాకు వచ్చిన వారు ముందస్తుగా లాడ్జిల్లో రూమ్‌లు బుక్ చేసుకుంటున్నారు.ఏళ్ల తరబడి నాలుగు రోజుల పాటు కోడిపందాలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. బరుల నిర్వాహకులు కొందరు చిన్నా..పెద్దా నాయకులను కలిసి అనుమతికి ఒప్పించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. బరుల నిర్వహణపై చూసీచూడనట్లు వదిలేయాలనే ఒత్తిడి పెరిగింది. రాజకీయాలకు అతీతంగా ఒక్కటై కోడిపందేలకు సై అంటున్నారు. కొందరు స్థానిక అధికారులను మచ్చిక చేసుకుంటున్నారు. మరికొందరిని ఒత్తిళ్లతో బెదరగొడుతూ బరుల జోలికి రాకుండా చక్రం తిప్పుతున్నారు.పందాల కోసం జిల్లాలకు కోట్లాది రూపాయలు చేరినట్టు తెలుస్తోంది. కోడి పందాలకు ముందు లక్షలాది రూపాయలు ప్రచారం పేరుతో పోలీసులు ఖర్చు చేయడం షరా మామూలుగానే మారుతోంది. పోలీసుల ఆంక్షలు..పందెంరాయుళ్లు పట్టువీడకపోతుండటంతో రెండు జిల్లాల్లోనూ ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది.కోడి పందాల స్థావరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. రెండు జిల్లాల్లోనూ బరులను ఎక్కడికక్కడే ధ్వంసం చేస్తున్నారు. చట్ట వ్యతిరేక పనులను ఉపేక్షించబోమని తేల్చి చెబుతున్నారు ఖాకీలు. పోలీసులు ఎన్ని రకాల ఆంక్షలు విధించినా?తగ్గేదే లే అంటున్నారు పందెం రాయుళ్లు. నిర్వాహకులు కూడా గుట్టు చప్పుడు కాకుండా పందాలకు రెడీ అయిపోతున్నారు.



## ఆసక్తికరంగా జమ్మలమడుగు పంచాయితీ

కడప, జనవరి 12, (న్యూస్ పల్స్)జమ్మలమడుగు వైసీపీ పంచాయితీ ఆసక్తికర మలుపు తిరుగుతుంది.కడప జిల్లా జమ్మలమడుగులో ఒకప్పుడు రామసుబ్బారెడ్డి, ఆదినారాయణరెడ్డిల మధ్య ఉద్రిక్త రాజకీయాలు నడిచేవి. ఇద్దరూ మాజీ మంత్రులే. మారిన రాజకీయ పరిణామాలతో ఎవరి దారి వారు చూసుకున్నారు. ఇప్పుడు జమ్మలమడుగు పంచాయితీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి మధ్య నడుస్తున్నాయి. వీరిద్దరి మధ్య మరో గ్రూప్ ఎంటరవ్వడం అప్పట్లో జరిగింది. ఈ ట్రయాంగిల్ ఆధిపత్యపోరు ఇప్పుడు కొత్త టర్న తీసుకుందట.జమ్మలమడుగు వైసీపీ ట్రయాంగిల్ ఆధిపత్యపోరుపై గతంలో పార్టీ పెద్దల దగ్గర పలు పంచాయితీలు జరిగాయి. కానీ ఎప్పటికప్పుడు సమస్యలు సమసినట్టు కనిపించినా అవి తాజాగానే ఉంటున్నాయి. ఇప్పుడు ఇంకో మలుపు తీసుకోవడం మరింత ఆసక్తిగా మారింది. ఎమ్మెల్యే వైరి వర్గం కొత్త నేతతో జత కలిసిందా అన్న చర్చ నడుస్తుంది. మొన్నటి ఎన్నికల్లో సీనియర్లను కాదని.. సుధీర్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో స్థానిక వైసీపీ నేతలంతా ఆయన గెలుపుకోసం కలిసి పనిచేశారు. మొదట్లో కొంచెం అటుఇటుగా ఉన్నా తర్వాత అంతా సర్దుకున్నారు. సీన్ కట్ చేస్తే.. అసలు కథ ప్రారంభం కావడానికి ఎంతో టైమ్ పట్టలేదు. కష్టపడిన పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై గుర్రుగా ఉంది పార్టీలోని ఓ వర్గం. ఇలాంటి వారంతా కలిసి పార్టీలో కొత్త గ్రూప్ పెట్టుకున్నారు.నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ ఒక వర్గం తయారైంది. ఆ మధ్య ఎమ్మెల్యే సమీప బంధువొకరు వ్యతిరేకవర్గాన్ని చేరదీయడంతో..అది తెలిసిన సుధీర్‌రెడ్డి పోలీసుల సాయంతో వారిని నిర్బంధించారు. దీంతో మరింతగా బుసలు కొడుతోంది స్వపక్షంలోని వైరివర్గం. మాజీ మంత్రి రామసుబ్బారెడ్డితో ఎమ్మెల్యేకు మొదటి నుంచి పడటం లేదు. వీరి మధ్య సయోధ్యకు పార్టీ పెద్దలు పలుమార్లు ప్రయత్నించినా సక్సెస్ కాలేదు. ఇంతలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇటీవల ఓ వివాహ వేడుకలో రామసుబ్బారెడ్డి చెంతకు చేరింది ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం. ఈ కలయికను చూసినవాళ్లకు ఆశ్చర్యమేస్తే.. జమ్మలమడుగు వైసీపీ రాజకీయం మరో మలుపు తిరుగుతుందా అన్న ఊహాగానాలు నడిచాయి.రామసుబ్బారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం తమ గోడునంతా వెళ్లబోసుకుందట. ఆయన కూడా అంతా విన్న తర్వాత పార్టీ పెద్దల చెవిలో వేశారట. ఇక్కడి బాగానే ఉన్నా.. వ్యతిరేకవర్గాన్ని బుజ్జగించే బాధ్యత మాజీ మంత్రిపైనే పెట్టారట. దీంతో అధిష్ఠానం ఎత్తుగడ ఏంటా అని అంతా చెవులు కొరుక్కుంటున్నారు. రామసుబ్బారెడ్డి ఈ సమస్యను తీరుస్తారా లేక ఇంకో నేత దగ్గరకు ఈ పంచాయితీ వెళ్తుందా అన్నది అర్థం కావడం లేదు. ప్రస్తుతం అందరి దృష్టీ రామసుబ్బారెడ్డిపైనే ఉందట. సమస్య ఎలా తీరుస్తారు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దగ్గరకు సందేశం ఏదైనా పంపుతారా? అలా వచ్చిన సందేశంపై ఎమ్మెల్యే రియాక్షన్ ఎలా ఉంటుంది వైరి వర్గాలు కలిసి పనిచేసే పరిస్థితులు జమ్మలమడుగులో ఉన్నాయా అన్నది ఆసక్తి రేపుతుంది

## ధర్మవరంలో పొలిటికల్ హీట్..!

అనంతపురం, జనవరి 12, (న్యూస్ పల్స్)రాజకీయాల్లో అనంతపురం జిల్లా తీరు కాస్త ఢిఫరెంట్. ఏదో ఒక నియోజకవర్గంలో రగడ కామన్. ఒక్కోసారి తాడిపత్రి.. మరోసారి బాలయ్య ఇలాకా హిందూపురం.. ఇంకోసారి రాప్తాడు. తాజాగా ధర్మవరంలో పొలిటికల్ హీట్ కనిపిస్తోంది. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి.. మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ మధ్య వార్ మరో అంకానికి చేరుకుంది. ఇద్దరూ రెండేళ్లపాటు సైలెంట్‌గా ఉన్నారు. కొంతకాలంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి లక్ష్యంగా బాణాలు సంధిస్తున్నారు టీడీపీని వీడి బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ. ధర్మవరంలో కేతిరెడ్డి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. వరసగా ఆ వివరాలు వెల్లడిస్తానని చెప్పారు మాజీ ఎమ్మెల్యేఅనుకున్నట్టుగానే మొదటి ఏపిసోడ్ విడుదల చేశారు సూర్యనారాయణ. ఎమ్మెల్యే అనుచరులు భూకబ్జాలు చేస్తున్నారని.. ప్రభుత్వ కార్యాలయాల్లో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాటికి సంబంధించిన ఆధారాలు ఇవే అంటూ కొన్ని బయటపెట్టారు మాజీ ఎమ్మెల్యే. ఈ ఆరోపణలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఈ విమర్శలు.. ప్రతి విమర్శల వల్ల పనికాదని అనుకున్నారో ఏమో.. మూడోసారి ఆరోపణల తీవ్రత పెంచారు మాజీ ఎమ్మెల్యే.చెరువు వెనకవైపు కొండమీద ఒక ఇంద్ర భవనాన్ని ఎమ్మెల్యే నిర్మించారని.. అదంతా కబ్జా చేసిందేనని మండిపడ్డారు సూర్యనారాయణ. కోట్లు విలువచేసే కార్లు, గుర్రాలు, బోటింగ్‌లను కేతిరెడ్డి ఏర్పాటు చేసుకున్నారని.. అవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఒక పురాతన ఆలయంలో గుప్తనిధుల తవ్వకాలు చేస్తున్నారని.. తన ఇంద్రభవనంలో అసాంఘీక కార్యకలాపాలు సాగిస్తున్నారని చెప్పి సంచలనం రేపారు సూర్యనారాయణ. అయితే మాజీ ఎమ్మెల్యే ఉనికి కోసమే రచ్చ చేస్తున్నారని వాదిస్తున్నారు కేతిరెడ్డి.ఈ ఫైట్‌లో ధర్మవరం టీడీపీ ఇంఛార్జ్ పరిటాల శ్రీరామ్ కూడా చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డిని.. మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణను ఇద్దర్నీ శ్రీరామ్ టార్గెట్ చేస్తున్నారు. ఒకవైపు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై విరుచుకుపడుతూనే.. ఇంకోవైపు సూర్యనారాయణపై గురిపెట్టారు. ఇలా ముగ్గురు నేతల వరస కామెంట్స్‌తో ధర్మవరం రాజకీయం వేడెక్కుతోంది. మరి.. ధర్మవరం దంచుడు రాజకీయాల్లో ఎవరు పైచెయ్యి సాధిస్తారో చూడాలి.

## శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం ప్రముఖ శైవ క్షేతం శ్రీశైలంలో బుధవారం సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 9.15 గంటలకు యాగశాల ప్రవేశం జరిగింది. ఈ సాయంత్రం 5 .30గంటల నుండి అంకురారోపణ ధ్వజారోహణ కార్యక్రమాలు జరిగాయి. కోవిడ్ నివారణ చర్యలు పాటిస్తూ ఉత్సవాల నిర్వహణ కొనసాగుతోంది. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, వాహనసేవలు జరుపుతారు.

ఈ నెల 18న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. సంక్రాంతి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆర్జిత మరియు ప్రత్యక్ష పరోక్షసేవలైన రుద్రహోమం, చండీహోమం, మృత్యుంజయహోమం, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి కల్యాణం, శ్రీ స్వామిఅమ్మవార్లకల్యాణం, ఏకాంతసేవలను నిలిపివేసారు. 14వ తేదీన ఉదయం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో సామూహిక భోగిపండ్ల కార్యక్రమం, 15వ తేదీన మహిళలకు ముగ్గులపోటీలు, 16వ తేదీన వేదశ్రవణం కార్యక్రమం, కనుమ పండుగ రోజున (16.01.2021) సంప్రదాయబద్దంగా గో పూజనిర్వహిస్తారు.

# ఆర్టీసీపై ఒమిక్రాన్ ఎఫెక్ట్




విజయవాడ, జనవరి 12, (న్యూస్ పల్స్) ఆర్టీసీ బస్సులపై ఒమిక్రాన్ ప్రభావం గణనీయంగా పడుతోంది. సంక్రాంతికి విపరీతమైన రద్దీ ఉంటుందని ఆశించిన సంస్థకు కరోనా కొత్త వేరియంట్ దెబ్బ కొడుతోంది. రోజురోజుకు కరోనా, ఒమిక్రాన్ కేసులు పెరిగిపోతుండడంతో పండక్కి సొంతూళ్లకు వెళ్లే వారు వెనకడుగు వేస్తున్నారు. కోవిడ్ సెకండ్ వేవ్ చేదు జ్ఞాపకాలకు భయపడి ప్రయాణాలు తగ్గించుకుంటున్నారు. ప్రస్తుతం ఆ ప్రభావం ఆర్టీసీ బస్సులపై బాగా కనిపిస్తోంది. వాస్తవానికి సంక్రాంతికి వారం రోజుల ముందు నుంచే బస్సుల్లో సీట్లు దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని దూరప్రాంతాలకు వెళ్లే వారు రెండు, మూడు వారాల ముందుగానే ముందస్తు రిజర్వేషన్లు చేయించుకుంటారు. కానీ, ఈ సంక్రాంతికి అలాంటి పరిస్థితి కనిపించడంలేదు. కోవిడ్ ప్రభావంవల్ల గత సంక్రాంతికి ఈ రీజియన్ నుంచి 1,093 స్పెషల్ బస్సులను నడిపారు. కోవిడ్ తగ్గుముఖం పట్టిందన్న ఉద్దేశంతో ఈ సంక్రాంతికి ఆర్టీసీ కృష్ణా రీజియన్ నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు 1,266 ప్రత్యేక (స్పెషల్) బస్సులు నడపాలని అధికారులు నిర్ణయించారు. వీటిలో విశాఖపట్నానికి 390, రాజమండ్రికి 360, హైదరాబాద్‌కు 362, చెన్నైకి 20, బెంగళూరుకు 14, రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు 120 బస్సులను తిప్పడానికి ప్లాన్ చేశారు. అయితే.. ఇప్పటివరకు రోజువారీ తిరిగే రెగ్యులర్ బస్సుల్లో 50 శాతం, స్పెషల్ బస్సుల్లో 40 శాతం వరకే ప్రయాణికులు రిజర్వేషన్లు చేయించుకున్నారు. గడచిన మూడు రోజుల్లో రీజియన్ నుంచి 600 స్పెషల్ సర్వీసులు నడపాల్సి ఉండగా కేవలం 150 బస్సులనే నడపగలిగినట్లు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎంవై దానం చెప్పారు. ఏటా సంక్రాంతి పండగకు హైదరాబాద్, విజయవాడ ప్రాంతాల నుంచి తూర్పు గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలకు వెళ్లే వారి సంఖ్య అత్యధికంగా ఉంటుంది. వీరంతా తమ స్వస్థలాలకు వెళ్లడానికి ముందస్తుగానే రిజర్వేషన్లు చేయించుకుంటారు. అందువల్ల బస్సుల్లో సీట్లు దొరకని పరిస్థితి ఉంటుంది. ప్రస్తుతం భర్తీ అవుతున్న సీట్లలో విజయవాడ?విశాఖపట్నం రూటుకే అత్యధిక డిమాండ్ కనిపిస్తోంది. విశాఖపట్నం మీదుగా విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాల వైపు వెళ్లే రెగ్యులర్ బస్సుల్లో దాదాపు నూరు శాతం రిజర్వేషన్లు అయిపోయాయి. ప్రత్యేక బస్సుల్లో మాత్రం ఆ స్థాయిలో సీట్లు భర్తీ కావడంలేదు. ప్రస్తుతం తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి సంక్రాంతికి వచ్చే ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉంటోందని ఆర్టీసీ అధికారులు అంచనాకొచ్చారు. కోవిడ్ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు ఆయా ప్రాంతాల నుంచి రాష్ట్రానికి రావడానికి ఆసక్తి చ్పూపకపోవడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. ఇక కోవిడ్ మళ్లీ విజృంభిస్తున్న నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం కూడా ప్రయాణికులు విధిగా మాస్కులు పెట్టుకోవాలని సూచిస్తోంది. అలాగే, రైల్వేశాఖ కూడా అప్రమత్తమైంది. అన్ని రైలు బోగీల్లోనూ ఆర్పీఎఫ్ సిబ్బంది తిరుగుతూ ప్రతి ప్రయాణికుడి వద్దకు వెళ్లి చూస్తున్నారు. మాస్కులు లేకుండా.. సరిగా ధరించని వారికి దగ్గరుండి మాస్కులు ధరించేలా చేస్తున్నారు.

# యథావిధిగా బోటు ప్రయాణాలు



పగిడ్యాల జనవరి 12, (న్యూస్ పల్స్) పగిడ్యాల మండలం లోని నెహ్రూ నగర్ గ్రామ సమిపంలోని శ్రీశైలం బ్యాక్ వాటర్ బోటు ప్రయాణం యథావిధిగా కొనసాగుతుందని ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ కు శ్రీశైలం బ్యాక్ వాటర్ పరివాహక ప్రాంతాలు అయినటువంటి పగిడ్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో అదేవిధంగా తెలంగాణ కొల్లాపూర్ సమీపంలోని సోమశిల. మంచాలకట్ట. తాండ. కొప్పునూరు. అయ్యవారిపల్లె. పెద్దమారు. చేల్ల పాడు. చిన్నమారు. కాలూరు. సింగోటం. పెంట్లవెల్లి. నాయిని పల్లె. గుమ్మడం. ఎల్లూరు. నందికొట్కూరు తాలుకా లోని బిజినవేముల. మిడుతూరు. గడివేముల. కుర్ర పోలూరు. నాగలూటి. పాములపాడు. ఎర్ర మఠం. కురుకుంద. నెహ్రూ నగర్. ప్రాత కోట. లక్ష్మాపురం. నాగటూరు. చెప్పుకుంటూ పొతే ఎన్నో ఇలాంటి గ్రామాల నుండి నదీ పరివాహక ప్రాంతం నుండి సుమారు 30 నిమిషాల బోటు ప్రయాణం ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్ లో నెహ్రు నగర్ మరియు చేల్ల పాడు. నెహ్రూ నగర్ మరియు మంచాలకట్ట కు బోటు ప్రయాణం ద్వారా ప్రయాణికులు వారి వారి స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. కానీ ముఖ్యంగా చెప్పాలంటే సింగోటం లక్ష్మి నరసింహ స్వామి జాతర సందర్భముగా బోటు ప్రయాణం ఎలా కొనసాగుతుందో కాని కొంతమంది లక్ష్మి నరసింహ స్వామి భక్తాదులు నెమరు వేసుకుంటున్నారు. సుమారు గత కొన్ని సంవత్సరాల క్రితం లక్ష్మీ నరసింహ స్వామి జాతర కు వెళ్లే భక్తులు మూర్వకొండ బొటూ ఘాటు నుండి లక్ష్మి నరసింహస్వామి జాతరకు వెళ్లే భక్తులు దాదాపుగా అరవై మంది జల సమాధి అయినా సంగతి ప్రతి ఒక్కరికి తెలిసిందే కానీ కొంతమంది స్వార్థ ప్రయోజనం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వినిపిస్తోంది.. ముఖ్యంగా చెప్పాలంటే ఘాటు బోటు నిర్వాహకులకు ఎలాంటి బోట్లకు లైసెన్సులు. పర్మిషిట్లు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుడబ్బులు పోగు చేసుకుంటున్నారని వినిపిస్తోంది.

## కాలువలో పడిన టాటా ఏస్

అనంతపురం జనవరి 12, (న్యూస్ పల్స్)అనంతపురం జిల్లా కనేకల్ మండల కేంద్రంలోని హెచ్ ఎల్ సి కెనాల్ వద్ద కనేకల్ కి చెందిన టాటా ఏస్ వాహన దారుడు వాహనాన్ని వాటర్ వాష్ చేయడానికి తన స్నేహితుడు తో పాటు హెచ్ ఎల్ సి కెనాల్ వద్ద కు నిన్న రాత్రి తీసుకెళ్లాడు. వాహనాన్ని వాటర్ వాష్ చేసిన అనంతరం వాహనాన్ని స్టార్ట్ చేసి రివర్స్ చేయబోయి ప్రమాదవశాత్తు కాలువ లోకి దూసుకెళ్లింది అది గమనించిన తన స్నేహితుడు హుటాహుటిన గ్రామంలోకి వెళ్లి సమాచారం తెలపడంతో స్థానికులు జెసిబి ని పిలిపించి జెసిబి సహాయంతో కాలువలోకి పడిపోయిన వాహనాన్ని బయటకు తీశారు. ఈ ప్రమాదంలో వాహనం పాక్షికంగా దెబ్బతింది. డ్రైవర్ అప్రమత్తమై కిందికి దూకడంతో ప్రమాదం తప్పింది.

## పంట కాలువల అధ్వాన పరిస్థితిపై రైతుల ఆందోళన

రాజమండ్రిజనవరి 12, (న్యూస్ పల్స్)పంట కాలువలు ల అధ్వాన పరిస్థితిలో వున్నాయని రైతులు నిరసన చేపట్టారు. పంట కాలువల్లో నీరు రావడం లేదంటూ అల్లవరం మండలం బెండమూర్లంక రైతులు రోడ్డెక్కారు. నారుమడులు వెయ్యండి అంటూ ఒత్తిడి చేసి మరీ ప్రోత్సహించిన అధికారులు రైతుల గోడు పట్టించుకోవడం లేదు..

పంట కాలువల్లో చుక్క నీరు కూడా రాని పరిస్థితి తలెత్తడంతో రైతులంతా అయోమయ పరిస్థితిలో ఉన్నామని అన్నారు. రైతులు అంత కలిసి చందాలు వేసుకుని బాగు చేసుకుందాం అంటే ధాన్యం అమ్మిన డబ్బులు నేటికీ డబ్బులు రాలేదని మండిపడుతున్నారు. అధికారులు వెంటనే పట్టించుకోకపోతే వేసిన నారు మడులను అలాగే వదిలేస్తాం. రబీ ప్రారంభంలోనే నీరు అందకపోతే ముందు ముందు పరిస్థితి అగమ్యగోచరంగా ఉందంటూ రైతులు నిరసన వ్యక్తం చేసారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యానికి బెండమూర్లంక కాలవే ఒక ఉదాహరణ అంటూ ఆరోపించారు.

# గంజాయికి చెక్..



విజయనగరం, జనవరి 12, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో గంజాయి మాఫియాను కూకూటి వేళ్లతో పెకలించి వేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. ప్రధానంగా ఇతర రాష్ట్రాల్లో ఉంటూ మన రాష్ట్రంలో గంజాయి దందాను శాసిస్తున్న స్మగ్లర్లకు చెక్ పెట్టేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిద్ధమైంది. 'ఆపరేషన్ పరివర్తన్' పేరిట ఆంధ్ర?ఒడిశా సరిహద్దుల్లో 8 వేల ఎకరాలకుపైగా గంజాయి సాగును సెబ్ ధ్వంసం చేసింది. ఇప్పుడు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల ఆట కట్టించేందుకు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. అందుకోసం అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల జాబితాను రూపొందించింది. ఆ రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ కార్యాచరణకు ఉపక్రమించింది. అత్యంత కీలకమైన ఈ ఆపరేషన్ కోసం జాయింట్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తోంది. ఏవోబీలో గంజాయి దందాను శాసిస్తున్న 648 మంది అంతర్రాష్ట్ర స్మగ్లర్లను సెబ్ గుర్తించింది. వారు విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో దశాబ్దాలుగా నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకుని గంజాయి అక్రమ రవాణాను వ్యవస్థీకృతం చేశారు. ఎంపిక చేసిన గిరిజనుల ద్వారా గంజాయి సాగు చేయించి, పంట వచ్చిన తరువాత ఎండబెట్టించి, వారే కొనుగోలు చేసి ఏడాది పొడుగునా ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారు. గత ప్రభుత్వాలు అడపాదడపా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకున్నాయి గానీ, ఇతర రాష్ట్రాల్లో తిష్టవేసిన స్మగ్లర్లపై గురి పెట్టలేదుమొదటిసారిగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వారి ఆట కట్టిస్తోంది. అంతర్రాష్ట్ర స్మగ్లర్లు ఉన్న రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులతో సెబ్ ఉన్నతాధికారులు ఇప్పటికే పలు దఫాలుగా చర్చించి ఉమ్మడి కార్యాచరణను రూపొందించారు. పరస్పర సహకారంతో ఇప్పటికే 50 మంది అంతర్రాష్ట్ర స్మగ్లర్లని సెబ్ అరెస్టు చేసింది. రాష్ట్ర అధికారులు ఆ రాష్ట్రాలకు వెళ్లి 30 మందిని అరెస్టు చేసి తీసుకువచ్చారు. తెలంగాణ పోలీసులు 15 మందిని మన రాష్ట్రానికి అప్పగించారు. కేరళ ఇద్దరిని, కర్ణాటక ఇద్దరిని, తమిళనాడు ఒకరిని అప్పగించాయి. మిగిలిన స్మగ్లర్లను కూడా అరెస్టు చేసేందుకు సెబ్ రెండంచెల్లో 'జాయింట్ టాస్క్ ఫోర్స్'ను ఏర్పాటు చేస్తోంది. డీజీపీ చైర్మన్‌గా ఉండే నోడల్ ఏజెన్సీలో సెబ్ కమిషనర్, డీఐజీలు సభ్యులుగా ఉంటారు. సెబ్ డైరెక్టర్ ఆధ్వర్యంలోని కార్యనిర్వాహక టాస్క్ ఫోర్స్‌లో ఎంపిక చేసిన జిల్లాల ఎస్పీలు, అదనపు ఎస్పీలు సభ్యులుగా ఉంటారు. ఈ జాయింట్ టాస్క్ ఫోర్స్ ఎప్పటికప్పుడు ఇతర రాష్ట్రాల పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ అంతర్రాష్ట్ర స్మగ్లర్లను అరెస్టు చేసి న్యాయస్థానంలో శిక్షలు విధించేలా పర్యవేక్షిస్తుంది. కాగా మన రాష్ట్రానికి చెందిన కొందరు స్మగ్లర్లు ఇతర రాష్ట్రాల్లో అక్రమ మద్యం, ఇతర దందాలకు పాల్పడుతున్నారు. ఆ రాష్ట్రాలు ఇచ్చిన జాబితా మేరకు సెబ్ అధికారులు వారిని అదుపులోకి తీసుకుని ఆ రాష్ట్రాల పోలీసులకు అప్పగిస్తున్నారు. ఇప్పటికే 20 మందిని వివిధ రాష్ట్రాలకు అప్పగించా

## రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి

రాజమండ్రి తూర్పు గోదావరి గొల్లప్రోలు మండలం చెబ్రోలు జాతీయరహదారి పై కారు ప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున గొర్రెల కాపరులపైకి కారు దూసుకెళ్లిన ఘటనలో ఒక గొర్రెల కాపరి మృతి చెందాడు. మరో

కాపరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో మరికొన్ని గొర్రెలకు తీవ్రగాయాలు అయ్యాయి. కారు కాకినాడ నుంచి వైజాగ్ వైపు కారు వెవేళ్ళాడుతూండగా ప్రమాదం జరిగింది. గొల్లప్రోలు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. కాకినాడ జె యన్ టి యు వీసీకి చెందిన కారుగా గుర్తించారు. తుని కి చెందిన గొర్రెల కాపరులు, పండుగా కావటంతో తిరిగి మందలను ఇంటికి తోలుకుని పోతుండగా ప్రమాదం జరిగింది.

# కారు ప్రమాదంలో ఎమ్మెల్యే పిన్నెల్లి బంధువుల మృతి

గుంటూరు గుంటూరు జిల్లాలో జరిగిన కారు ప్రమాదం ప్రభుత్వ విప్, వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తమ్ముడి ఇంట్లో తీవ్ర విషాదాన్ని నింపింది. సంక్రాంతికి కొత్త దుస్తులు కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో అనుకోని ప్రమాదం ఎదురైంది. కారు అదుపు తప్పి కాల్వలోకి దూసుకెళ్లింది. ఒకరు సురక్షితంగా బయటపడగా.. మిగిలినవారు గల్లంతయ్యారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాబాయి సుందరరామిరెడ్డి చిన్న కుమారుడు మదన్‌మోహనరెడ్డికి ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తెను మాచర్ల మండలం కొత్తపల్లిలోని అమ్మమ్మ ఇంటి వద్ద విడిచిపెట్టారు. మదనమోహన్ రెడ్డి తన భార్య లావణ్య, పెద్ద కుమార్తె సుమేఘతో కలిసి పండుగకు కొత్త వస్త్రాలు కొనుగోలు చేసేందుకు విజయవాడ వెళ్లారు. మంగళవారం సాయంత్రం విజయవాడ నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. వీరు ప్రయాణిస్తున్న కారు దుర్గి మండలం అడిగొప్పల దగ్గర సాగర్ కుడికాలువలోకి దూసుకెళ్లింది. కారు నడుపుతున్న మదన్‌మోహనరెడ్డి కారు తలుపు తీసుకొని ఈదుకుంటూ బయటపడ్డారు. కుటుంబసభ్యులను కాపాడుకోలేక అక్కడే పడిపోయారు. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికి అటువైపుగా వెళ్తున్నవారు కారు గల్లంతు విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రమాదం గురించి తెలియగానే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జలవనరులశాఖ అధికారులతో మాట్లాడి బుగ్గవాగు దగ్గర నీటిని నిలిపి వేయించారు. కాలువలో గాలింపు చేపట్టగా.. కారులోనే మదన్ మోహన్ భార్య లావణ్య, పెద్ద కూతురు సుమేఘా డెడ్‌బాడీలను బయటకు తీశారు. ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించే క్రమంలో కారు సాగర్ కాలువలోకి దూసుకెళ్లిం ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రమాదంతో మదన్ మోహన్ రెడ్డి కుటుంబం తీవ్ర విషాదం మునిగిపోయింది.

# ఒమిక్రాన్ టెన్షన్.. జాగ్రత్తలు తప్పని సరి




హైదరాబాద్, జనవరి 12, (న్యూస్ పల్స్)చలికాలంలో జలుబు మామూలే. ఒళ్లనొప్పులు కూడా అంతే! కానీ, అవి తగ్గిపోతాయిలే అనుకునే రోజులు పోయాయి. ఇప్పుడు జలుబు చేసినా, ఫ్లూ వచ్చినా తేలికగా తీసుకునేలా లేదు. ఎందుకంటే... ఒమిక్రాన్, ఫ్లూ.. వీటన్నింటిలో లక్షణాలు దాదాపు ఒకేలా ఉండడమే అందుకు కారణం. దాంతో కరోనా సోకిందేమోనన్న అనుమానం వస్తోంది చాలామందికి. సీజన్?లో వచ్చే హెల్త్? ప్రాబ్లమ్స్?ని కరోనా అని పొరబడొద్దు. లక్షణాలను బట్టి కరోనా సోకిందా? లేదా? అనేది తెలుసుకోవాలి అంటున్నారు డాక్టర్లు. కరోనా కొత్త వేరియెంట్? ఒమిక్రాన్ ? కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అయితే, అందర్నీ కలవరపెడుతున్న సమస్య ఏంటంటే... ఒమిక్రాన్? ఇన్ఫెక్షన్ వస్తే ఫలానా లక్షణాలు కనిపిస్తాయని ఇప్పటికీ కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఒమిక్రాన్? అనేది మ్యుటెంట్ వేరియెంట్. ఒమిక్రాన్ ఇన్ఫెక్షన్? అయినా, డెల్టా అయినా, ఇన్?ఫ్లుయెంజా అయినా మొదట్లో లక్షణాలు ఒకేలా ఉంటాయి. కానీ, రెండు మూడు రోజుల్లో లక్షణాల తీవ్రత, మార్పుని బట్టి అది ఏ రకం ఇన్ఫెక్షన్ అనేది కనిపెట్టొచ్చు. ఉదాహరణకు... ఫ్లూ ఇన్ఫెక్షన్?లో ముక్కు కారడం, ముక్కు పట్టేయడం, జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు లూజ్? మోషన్స్ అవుతాయి కూడా. అదే కరోనా ఇన్ఫెక్షన్? అనుకోండి జ్వరం, బాడీపెయిన్స్, శ్వాస తీసుకోవడం కష్టమవడం వంటివి ఇబ్బందిపెడతాయి.

ఒమిక్రాన్? లక్షణాలివి

ఒమిక్రాన్? సోకినవాళ్లకి బాడీపెయిన్స్? ఎక్కువ ఉంటాయి. అది కూడా ఒక్కసారిగా బాడీపెయిన్స్? వస్తాయి. తగ్గిపోతాయి. గొంతు మంటగా అనిపిస్తుంది. వాసన, రుచి కోల్పోవడం ఉండదు. లక్షణాల తీవ్రత తక్కువ కనుక చాలామంది తమకు ఒమిక్రాన్ ఇన్ఫెక్షన్? సోకిందన్న విషయమే గుర్తించట్లేదు. నాలుగు రోజులకి మించి జలుబు ఉంటే అది ఒమిక్రాన్? ఇన్ఫెక్షన్ కావొచ్చు. వెంటనే డాక్టర్?ని కలిసి, కరోనా టెస్ట్ చేయించుకోవాలి. కరోనా టెస్ట్? చేయించుకుంటేనే ఒమిక్రాన్? సోకిందనే విషయం తెలుస్తుంది. డెల్టాప్లస్ ఇన్ఫెక్షన్?కు ఇప్పటికే వాడుతున్న ట్రీట్మెంట్.. ? ఒమిక్రాన్?కు కూడా సరిపోతుంది. ఒమిక్రాన్? లక్షణాలు ఐదు రోజుల్లో తగ్గిపోతాయి. కాక్?టెయిల్? ఇంజెక్షన్? ఒమిక్రాన్? ఇన్ఫెక్షన్?ని తగ్గించలేదు. తరచుగా జ్వరం వచ్చేవాళ్లకు, రక్తంలో ఆక్సిజన్? లెవల్స్ తక్కువ ఉన్నవాళ్లకు, ఆగకుండా దగ్గు వచ్చేవాళ్లకి రెమిడిసివిర్? పనిచేస్తుంది

వీళ్లు హైరిస్క్? గ్రూప్?

పెద్దవాళ్లు, వ్యాక్సిన్? వేసుకోనివాళ్లు, ఇమ్యూనిటీ తక్కువ ఉన్నవాళ్లు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడేవాళ్లలో ఒమిక్రాన్ ఇన్ఫెక్షన్ తీవ్రత ఎక్కువ. అయితే వ్యాక్సిన్? తీసుకున్నంత మాత్రాన ఒమిక్రాన్? ఇన్ఫెక్షన్ రాదని చెప్పలేం. అయితే, వీళ్లకి అడ్వాంటేజ్? ఏంటంటే... ఇన్ఫెక్షన్ సోకినా పెద్దగా ఇబ్బంది ఉండదు. లక్షణాలు తక్కువ ఉంటాయి కాబట్టి హాస్పిటల్?కి వెళ్లాల్సిన అవసరం రాదు. ఈ సీజన్?లో పెద్దవాళ్లు, చిన్నపిల్లల ఆరోగ్యంపై ఓ కన్నేసి ఉండడం చాలా ముఖ్యం.

రీ?ఇన్ఫెక్షన్ ఛాన్స్?

ఏదైనా ఇన్ఫెక్షన్? వచ్చి, తగ్గిన తర్వాత ఆటోమెటిక్?గా ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇమ్యూనిటీ ఎన్ని రోజులు ఉంటుందనే దానిపైనే ఏ ఇన్ఫెక్షన్ అనేది ఆధారపడి ఉంటుంది. కరోనా మిగతా వేరియెంట్ల యాంటీబాడీలు 30 ?40 రోజులు యాక్టివ్?గా ఉంటాయి. అయితే, ఒమిక్రాన్? విషయంలో ఇమ్యూనిటీ ఎన్ని రోజులు ఉంటుందనేది తెలియదు. కరోనా రీ?ఇన్ఫెక్షన్? కేసుల్లో చాలావరకు డెల్టా, ఒమి క్రాన్? వేరియెంట్లు... రెండింటి వల్ల వస్తున్నాయి. డెల్టాప్లస్? ఇన్ఫెక్షన్? కూడా మళ్లీ వస్తోంది. ఇప్పటివర కైతే ఒమిక్రాన్? రీ?ఇన్ఫెక్షన్? కేసులు రిజిస్టర్? కాలేదు.

కొవిడ్?, ఫ్లూ, ఇతర వైరల్? ఫీవర్?... లక్షణాలు ఒకేలా అనిపిస్తాయి. అయితే, జాగ్రత్తగా గమనిస్తే లక్షణాల తీవ్రత అన్నింటిలో ఒకేలా ఉండదు. ఈ మూడింటిని సింప్టమ్స్?ని బట్టి అంచనా వేయొచ్చు. ఒకవేళ కోవిడ్ అనిపిస్తే మాత్రం వెంటనే టెస్ట్ చేయించుకోవాలి.

పొడి దగ్గు: కొవిడ్ ఇన్ఫెక్షన్?, ఫ్లూలో ఎక్కువ. జలుబులో అప్పుడప్పుడు.

జ్వరం: కొవిడ్? ఇన్ఫెక్షన్?, ఫ్లూ వచ్చినప్పుడు జ్వరం వస్తుంది.

ముక్కు పట్టేయడం: కొవిడ్?లో తక్కువ. ఫ్లూలో చాలా ఎక్కువ.

గొంతునొప్పి: కొవిడ్?, ఫ్లూలో కొన్నిసార్లు, జలుబు ఉన్నప్పుడు ఎక్కువ.

శ్వాసలో ఇబ్బంది: కొవిడ్? సోకిన కొందరిలో, ఫ్లూలో ఈ లక్షణం కనిపించదు.

తలనొప్పి: కొవిడ్? ఇన్ఫెక్షన్?లో అప్పుడప్పుడు, ఫ్లూలో అయితే చాలాసార్లు ఉండదు.

ఒళ్లు నొప్పులు: కొవిడ్?లో అప్పుడప్పుడు, అదే ఫ్లూలో మాత్రం చాలాసార్లు.

డయేరియా: కొవిడ్?లో చాలా అరుదుగా. ఫ్లూలో అప్పుడప్పుడు.

అలసట: కొవిడ్?లో అప్పుడప్పుడు. ఫ్లూలో ఎక్కువ.

తుమ్ములు: కొవిడ్, ఫ్లూలో కనిపించవు.

తప్పనిసరి జాగ్రత్తలు

డెల్టాప్లస్? కంటే ఒమిక్రాన్? వైరస్? చాలా వేగంగా వ్యాపిస్తోంది. బయటకు వెళ్లినప్పుడు మాస్క్?, శానిటైజర్? తప్పనిసరి. క్లాత్? మాస్క్?తో ప్రొటెక్షన్? తక్కువ. క్లాత్?మాస్కులు చాలా చిన్నగా ఉండి కరోనా వేరియెంట్లని అడ్డుకోలేవు. అందుకే సర్జికల్? మాస్క్? పెట్టుకోవాలి. కరోనా టెస్టులు చేసేవాళు ,, పేషెంట్లకి ట్రీట్మెంట్? చేసే సిస్టర్లు, డాక్టర్లు ఎన్?95 మాస్క్? వాడాలి. జనం గుంపులుగా ఉండే ప్లేస్?లకి వెళ్లొద్దు. ప్రొటీన్లు, విటమిన్లు అందే ఫుడ్? తినాలి. ఇమ్యూనిటీ పెంచుకోవడం కోసం ఆకుకూరలు, పండ్లు, నట్స్? ఎక్కువ తినాలి.




## అంతర్జాతీయ విమానాశ్రయంలో నీటి ఇక్కట్లు

ఎరక్కపోయి ఇరుక్కున్నవైనం

తిరుపతి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో నీటి ఇక్కట్లు ఏర్పడ్డాయి. దానికో వింత కారణముంది. ఇంతకుముందు మంత్రి బొత్స సత్యనారాయణ కు స్వాగతం పలికేందుకు అధికారపార్టీ యువనేత వచ్చారు. అయనను విమానాశ్రయంలోకి ఒక ఉద్యోగి అనుమతించలేదు. తనకు ప్రోటోకాల్ ఉందంటూ యువనేత వాగ్వాదం చేసాడు. చివరకు ఉన్నతాధికారి జోక్యంతో యువనేత విమానాశ్రయంలోకి వెళ్లాడు. పోతూపోతూ తన తడాఖా చూపుతానంటూ సవాల్ విసిరాడు. రాత్రికి రాత్రే తిరుపతి విమానాశ్రయానికి, ఉద్యోగుల నివాస గృహాలకు నగరపాలక సంస్థ నీటి పంపిణీ ఆపేసింది. విమానాశ్రయ ప్రయాణికుల అవసరాలు తీర్చేందుకు రోజుకు 18 ట్యాంకర్ల నీటిని ఎయిర్ పోర్ట్ అధికారులు కొనుగోలు చేస్తున్నారు. నీటి సమస్య పరిష్కారానికి ఎయిర్ పోర్ట్ అధికారులు నగర పాలక సంస్థ చుట్టూ తిరుగుతున్నారు. అయినా సదరు యువనేత మాత్రం అనుగ్రహించడం లేదని సమాచారంని

## శ్రీవారిని దర్శించుకున్న బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి

తిరుమల తిరుమల శ్రీవారిని బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. కరోనా త్వరగా అంతమవ్వాలని స్వామిని కోరుకున్నా. ఎపి ప్రభుత్వం తీసుకున్న వివాదస్పద నిర్ణయాల వల్ల పేద ప్రజలు అట్టడుగుకు వెళ్లి పోతున్నారు. సామాన్యుడు నేడు ఇసుక,స్టిల్. సిమెంట్ కొనే పరిస్థితిలో లేదు. సినిమా టికెట్లు ధరలు కాదు కనీస అవసర వస్తువుల ధరలు తగ్గించేలా ప్రభుత్వం దృష్టి సారించాలి. ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలోనే ఏ రాష్ట్రానికి

ఈ రకమైన పరిస్థితి లేదు. ఆదాయ వనరులు పెంచే విషయంలో ప్రభుత్వం విఫలం అయింది. ఒక చేత్తో ఓటు బ్యాంకు కు తాయిలాలూ వేస్తూ మరో చేత్తో నిత్యవసర సరుకుల ధరలు పెంచుతున్నారు. గడిచిన 30 నెలలు రాష్ట్రాన్ని ప్రభుత్వం తిరోగమనం వైపు తీసుకు వెళ్లింది. ఉన్న 30 నెలలు అవకాశం ఉన్న ప్రభుత్వం రాష్ట్రాన్ని పురోగతి వైపు తీసుకెళ్లాలి. వచ్చే ఎన్నికల్లో బీజేపీ,జనసేన కలిసి పోటీ చేతిస్తుందని పవన్ కళ్యాణ్ స్పష్టంగా తెలియ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా మైనియం పాలిటిక్స్ చేస్తున్నాయి ఆయన స్పష్టం చేశారు. మాత్రమే రాబోయే రోజుల్లో బిజెపి,జనసేన మాత్రమే కలిసి పోటీ చేస్తుంది. వన్, సైడ్ లవ్,టు సైడ్ లవ్ అని ఆశలు పెట్టుకున్న వ్యక్తులకు పవన్ నిర్ణయంతో స్పష్టం అయింది అనుకుంటున్నాం. 2024 లో బిజెపి,జనసేన పొత్తుతో అధికారంలోకి వస్తేనే ఆంధ్ర ప్రదేశ్ బాగు పడుతుంది. బిజెపి,జనసేన ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు అనేది మా జాతీయ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని అయన అన్నారు.

# యువత కు స్వామి వివేకానంద మార్గదర్శకం కావాలి

## తెలుగు యువత కార్యదర్శి సుధీర్ రెడ్డి

కౌతాళం జనవరి 12,( విభారె) ప్రతి యువత స్వామి వివేకనంద అడుగుజాడల్లో నడవాలని ప్రతి ఒక్కరికి మార్గదర్శకం కావాలని ధైర్యంతో సాగి పోయే సంకల్పం కావాలని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి సుధీర్ రెడ్డి , తెలుగు యువత కార్యదర్శి దివాకర్ రెడ్డి నీటి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటపతిరాజు, మైనారిటీ కార్యదర్శి రహిమాన్ పేర్కొన్నారు.బుధవారం తెలుగు దేశం పార్టీ స్థానిక కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో వివేకానంద జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద గారు చికాగో ప్రసంగం ద్వారా హిందూమతం ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసి,తన బోధనల ద్వారా ఎంతోమంది యువతలో స్ఫూర్తిని నింపి వారికి ఆదర్శంగా నిలిచిన శ్రీస్వామివివేకానంద 159 వ జయంతి సందర్భంగా వారి సేవలను మననం చేసుకుంటూ దేశంలోని యువతకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు,తెలియజేశారు. యువత అంత స్వామి వివేకానంద గారి చరిత్ర ను తెలుసుకొని వారి

అడుగు జాడల్లో నడవాలని తెలుగు యువత కు పిలుపునిచ్చారు.అనంతరం భారీగా ర్యాలీ నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి పి అధ్యక్షులు సాల్మన్ రాజు టిఎన్ఎస్ఎఫ్ తెలుగు యువత శివ మూర్తి తెలుగు యువ లీడర్స్ కాశీ విశ్వనాథ్ మంజు ,డాక్టర్ రాజనందు సిద్దు , సునీల్, సతీష్ నాయుడు ,భారీగా తెలుగు తెలుగు తమ్ముళ్ళ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# బరులు ధ్వంసం చేస్తున్న పోలీసులు

కాకినాడ జనవరి 12,( విభారె)సంక్రాంతి పండుగలో కోడిపందాలు, పేకాట, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు జిల్లా పోలీసులు చెక్ పెడుతున్నారు. పటిష్టమైన వ్యూహం మరియు సమాచారంతో కోడిపందాల బరులను ధ్వంసం చేస్తున్నారు. “సంప్రదాయ సంక్రాంతి” నిర్వహణలో భాగంగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది యువత మరియు ప్రజలు సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట, గుండాట వంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండేందుకు “సంప్రదాయ సంక్రాంతి” క్రీడా పోటీలను నిర్వహిస్తుండటం అందరికీ తెలిసినదే. ఒక వైపు సంప్రదాయ క్రీడా పోటీలను నిర్వహిస్తూనే చట్ట వ్యతిరేక కోడిపందాల నిర్వహణను నిలువరించడానికి ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాల మేరకు స్థానిక పోలీసు అధికారులు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీసు అధికారుల సహకారంతో కోడిపందాలు నిర్వహించే బరులను గుర్తించే పనిలో నిమగ్నమైనారు. దీనిలో భాగంగా ఎప్పటికప్పుడు రెవిన్యూ అధికారుల సమన్వయంతో సిద్ధం చేసిన బరులను గుర్తించి ధ్వంసం చేస్తూ యజమానులకు ముందస్తు నోటీసులు ఇచ్చి చట్టపరంగా ఉత్పన్నమయ్యే పరిణామాలు తెలియజేస్తూ ఏ మాత్రం ఉపేక్షించేది లేదనే గట్టి సంకేతాలిస్తున్నారు. ఇప్పటికే అమలాపురం, రామచంద్రాపురం, పెద్దాపురం సబ్ డివిజన్లు, ఏజెన్సీ ప్రాంతాలలో మరియు ఇతర ప్రాంతాలలో కోడిపందాల నిర్వహణ, బరుల ఏర్పాటుపై పక్కా సమాచారం సేకరించి రెవిన్యూ మరియు పోలీసు అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి గత రెండు రోజుల నుండి బరులను ధ్వంసం చేస్తున్నారు. కోడిపందాల నిర్వహణకు ఎటువంటి అధికారిక, అనధికారిక అనుమతులు లేవని, అటువంటి ప్రచారాలు, వదంతులను తిప్పికొట్టేల స్థానిక పోలీసు అధికారులు మరియు సిబ్బంది క్షేత్ర స్థాయిలో సంక్రాంతి పండుగ ముగిసేవరకు ఏవిధమైన అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా చూసేలా గట్టి చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసారు. ఎవరైనా కోడిపందాల నిర్వహణకు పాల్పడినా, నిర్వాహకులకు, బరులను సిద్ధం చేస్తున్న వారికి సహకరించినా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ముగ్గురు చైన్ స్నాచర్స్ అరెస్ట్

గుంటూరు జనవరి 12,( విభారె) గత ఆరు నెలలుగా వరుస చైన్స్నాచింగ్ నేరాలతో పోలీసులను హడలెత్తించిన ముగ్గురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ధరణికోటకు చెందిన సయ్యద్ యాసిన్ అమానుల్లా, పఠాన్ మన్సూర్, అరండల్పేటకు చెందిన షేక్ మహ్మద్ హుస్సేన్ను అరెస్టు చేసి వారి నుంచి రూ.7,68,000 ఖరీదైన 312 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ నిందితులను మీడియా ఎదుట హాజరుపరచి వివరాలు వెల్లడించారు. గతంలో ధరణికోటలో ఉన్న సమయంలో యాసిన్, మన్సూర్లు స్నేహితులు. వీరిరువురు కారు డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారు. అయితే చెడు అలవాట్లకు లోనై కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో వీరుచైన్ స్నాచింగ్ నేరాలను ప్రారంభించారు. వీరి స్నేహితుడైన బంగారం పని చేసే మహమ్మద్ హుస్సేన్తో కలిసి వీరు నగరంలో ఒంటరిగా వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని గత జులై నుంచి డిసెంబరు వరకు అరండల్పేట స్టేషన్ పరిధిలో 2, పట్టాభిపురం స్టేషన్ పరిధిలో 7 వెరసి 9చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడ్డారు. ఈ ముఠాను అరెస్టు చేసేందుకు అర్బన్ అదనపు ఎస్పీ కె.సుప్రజ ఆధ్వర్యంలో అరండల్పేట, పట్టాభిపురం పోలీసులు 230 సీసీ కెమెరాలను జల్లెడపట్టారు. పట్టాభిపురం సీఐ రాజశేఖరరెడ్డి, ఎస్ఐలు అబ్దుల్ రెహ్మాన్, ఎస్.రవీంద్ర, డి.ప్రవీణ్, కానిస్టేబుళ్లు ఈ ముఠాను అరెస్టు చేసినట్టు అర్బన్ ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఎస్పీ నగదు రివార్డులతోపాటు ప్రశంసాపత్రాలు అందించారు.

# సోమరితనమే అసలు దరిద్రం అన్న స్వామి



హైదరాబాద్,జనవరి11: మానవుని నైతిక, ధార్మిక ప్రవర్తనే కీలకమని వివేకానందుడు చెప్పారు. యువతను జాగృతం చేసి, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి ముందుకు నడిపిన వారిలో స్వామి వివేకానంద అగ్రగణ్యుడు. ఆత్మవిశ్వాసం లేనివాడు నాస్తికుడు అనేది నేటి మాట అని నిర్మొహ మాటంగా చాటాడు స్వామి వివేకానంద. అంతేకాక 'మనం సోమరులము, ఏ పని చేయలేము ముందు మనమంతా సోమరిత నాన్ని వదిలి కష్టించి పనిచెయటం అలవర్చుకోవాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది అంటూ యువత రాన్ని ప్రేరేపించిన మహాశక్తి, గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని హైదరాబాద్ రామకృష్ణమఠం స్వామి బోధమయానంద అభిప్రాయపడ్డారు. పతనం నుంచి ఈ ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి వివేకానందుడు ప్రపంచాన్ని చైతన్యవంతం చేయటానికి ప్రయత్నించారు. విలువల దార్శనికతతో సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుకొనిపోలేకపోతే భౌతిక సంపద తెచ్చిపెట్టే ప్రగతి పతనం వైపు దారితీస్తుంది. అందుకే భౌతికవాదానికి కొనసాగింపుగా ఆధ్యాత్మికత అవసరమని వివేకానంద భావించారని వివరించారు. మన మత వ్యవస్థలను హేతుబద్ధమైన, చైతన్యశీలమైన వేదాంతపు తర్కంతో విప్లవీకరించారు.అందుకే వివేకానందుడు చోదక శక్తిగా నిరంతరం యువతకు మేలుకొలుపుగా ఉంటాడు. గొప్ప అవకాశాలే వస్తే ఏమి చేతకాని వారు కూడా ఏదో గొప్ప సాధించ వచ్చు. కానీ ఏ అవకాశాలూ లేనప్పుడు కూడా ఏదైనా సాధించాలనే పట్టుదల ఉన్నవారే గొప్పవారు కాగలుగుతారు. ఇలాంటి కోవలోకి స్వామి వివేకానంద వస్తారు. అనంత శక్తి, అపారమైన ఉత్సాహం, అమేయ సాహసం, అఖండ సహనం ఇదే మనకు కావలి. వీటితోనే ఘనతను సొంతం చేసుకోగలం. వెనక్కి చూడకండి ముందడుగే వేయండి. అన్న సూక్తిని పాటించేలా జనాన్ని జాగృతం చేసిన మహనీయుడాయన. అన్నింటికి మించి పట్టుదలే మనిషిని మనీషిగా మారుస్తుందని ఉద్బోధిస్తాడు. దైవ విశ్వాసం కంటే మానవ విశ్వాసం ముఖ్యమని బోధిస్తాడు. ముక్కోటి దేవతలలోనూ నమ్మకమున్నా నీలో నీకే విశ్వాసం లేకపోతే నీకు ముక్తి లేదంటాడు. ఆయన భావజాలంతో సాగుతున్న జాతిపునర్నిర్మాణ కార్యంలో పాల్గొని రామకృష్ణ

## జాతిని జాగృతం చేసిన మహానుభావుడు వివేకానంద స్ఫూర్తిని కొనసాగిస్తున్న హైదరాబాద్ మఠం

మఠం లాంటి సంస్థలు, వ్యక్తులు ఇప్పటికీ నిరంతరంగా శ్రమిస్తున్నాయి. భారతదేశంలో వేల సంవత్సరాలనుండే ఒక మనిషి జీవితానికి లక్ష్యం చతుర్విధ పురుషార్థాలుగా ధర్మం, అర్థం, కామం, మోక్షం అని చెప్పారు. భౌతికసుఖాలు, సంపదలు వద్దనలేదు. అందులోనే మునగకుండా సత్యాన్వేషణలో మోక్ష సాధనకు కృషిచేయాలని చెప్పారు. వివేకానందుని వ్యక్తిత్వాన్ని, సందేశాన్ని సామ్యవాద దేశాలు కూడా ప్రస్తుతించాయి. రష్యా, చైనాలలో వివేకానందుని 120వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. సామాజిక పరివర్తన అనే ఇంజనుకు తగిన ఇంధనం వేదాంతమేనని వివేకానందుని స్పష్టమైన అభిప్రాయం. ఆయన సామాజిక చింతనలో మరో స్పష్టత 'జాతీయ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థానంలో ఉన్న వారిని పడగొట్టటం కాదు, దిగువన ఉన్న వారిని ఉన్నతస్థితికి తీసుకొనివెళ్ళటం అన్నదే స్వామి లక్ష్యం. హిందుత్వంపై వివేకానంద గర్వ్సే కహో హమ్ హిందూ హై అని చెప్పారు. అలా చెబితే వేల సంవత్సరాల మన మహాపురుషుల పరంపర, చరిత్ర, సంస్కృతులు మనకు గుర్తువస్తాయి. వివేకానందుడు హిందూ సమాజ పునరుజ్జీవనానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి కృషి చేశారు. ఆయన ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. వివేకానందునికి సత్యసిద్ధాంతమైన వేదాంతం ముఖ్యం. 'ఈ దేశం బాగుపడాలంటే జనసామాన్యాన్ని జాగృతపరచాలి. మన జాతి చేసిన అతిపెద్ద పాపం జన సామాన్యాన్ని నిర్లక్ష్యం చేయడం. వారిని ఎదగనిస్తే సమాజం బాగుపడు తుంది. వారికి సకారాత్మకమైన విద్య నందిస్తూ జాగృతం చేయటం మనందరి కర్తవ్యమని' వివేకానందుడు చెప్పేవారు. అందుకే 'దరిద్రదేవోభవ' అన్నది ఆయన మంత్రమయ్యింది. వివేకానందుడు సాంస్కృతిక జాతీయవాదానికి పెద్దపీట వేసాడని బోధమయానంద వివరించారు.

# జస్ప్రీత్ బుమ్రా 142.3 స్పీడ్.. పాపం ప్రొటీస్ కెప్టెన్.. వీడియో వైరల్!

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 223 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. ఇక తొలి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన ప్రొటీస్ జట్టు.. కెప్టెన్ డీన్ ఎల్గర్ వికెట్‌ను ఆదిలోనే కోల్పోయింది. ఓ అద్భుతమైన డెలివరీతో బుమ్రా.. ఎల్గర్‌ని పెవిలియన్‌కు పంపాడు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో బుమ్రా వేసిన లెంగ్త్ డెలివరీకి ఎల్గర్ అడ్డంగా దొరికిపోయాడు. బుమ్రా వేసిన లెంగ్త్ డెలివరీను ఎల్గర్ ఢిఫెన్స్ ఆడటానికి ప్రయత్నించాడు.ఈ క్రమంలో బంతి ఎడ్జ్ తీసుకుని స్లిప్‌లో ఉన్న పుజారా చేతికి వెళ్లింది. దీంతో పూర్తి నిరాశతో ఎల్గర్ వెనుదిరిగాడు. అంతకముందు కెప్టెన్ కోహ్లి(79) ఒంటరి పోరాటం చేయడంతో 223 పరుగుల గౌరవప్రదమైన స్కోర్‌ను భారత్ చేయగల్గింది. సఫారీ బౌలర్లలో రబాడ 4, మార్కో జన్సెన్ 3, ఒలీవియర్, ఎంగిడి, కేశవ్ మహారాజ్ తలో వికెట్ సాధించారు. ఇక తొలి రోజు ఆటముగిసే సమయానికి వికెట్ నష్టానికి దక్షిణాఫ్రికా 17 పరుగులు చేసింది. క్రీజ్‌లో మార్క్రమ్(8), కేశవ్ మహారాజ్(6) ఉన్నారు.


# 90 సినిమాల్లో చూడని రాజశేఖర్ ని 'శేఖర్'లో చూస్తారట!



రాజశేఖర్ కథానాయకుడిగా జీవిత 'శేఖర్' సినిమాను రూపొందిస్తున్నారు. మలయాళంలో 2018లో వచ్చిన 'జోసెఫ్' సినిమాకి ఇది రీమేక్. మలయాళంలో జోజు జార్జ్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి పద్మకుమార్ దర్శకత్వం వహించాడు. రిటైర్మెంట్ తీసుకున్న తరువాత ఒక నలుగురు పోలీస్ ఆఫీసర్స్ జీవితంలో జరిగిన ఒక సంఘటన చుట్టూ ఈ కథ నడుస్తుంది. ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ జోనర్లో ఈ కథ ఇంట్రెస్టింగ్ గా కొనసాగుతుంది. 'ఆలీతో సరదాగా' కార్యక్రమంలో పాల్గొన్న జీవిత రాజశేఖర్ లు ఈ సినిమాను గురించి ప్రస్తావించారు.జీవిత మాట్లాడుతూ .. “ఈ సినిమాలో రాజశేఖర్ లుక్ కోసం ముందుగా ఫొటో షూట్ చేశాము. డెఫినెట్ గా ఇంతవరకూ ఇది రాజశేఖర్ గారు చేయని పాత్ర. ఈ సినిమాలో ఆయన ఏజ్ కూడా యాభై ఏళ్ల పైబడే ఉంటుంది. 80 శాతం సినిమాలో అలాగే కనిపిస్తారు. 20 శాతం మాత్రం ఫ్లాష్ బ్యాక్ ఉంటుంది. రాజశేఖర్ గారికి ఇది 91వ సినిమా. గత 90 సినిమాల్లో చూడని ఒక రాజశేఖర్ గారిని ఆడియన్స్ ఈ సినిమాలో చూస్తారు. నేను ఆడియన్స్ ని రిక్వెస్ట్ చేసేది కూడా ఏమిటంటే రాజశేఖర్ గారి గత చిత్రాలను దృష్టిలో పెట్టుకుని ఈ సినిమాను ఊహించుకోవద్దు.ఈ సినిమాలో ఫైట్లు .. యాక్షన్ సీక్వెన్స్ ఉండవుగానీ వాటిని చూసినప్పుడు మనకి ఎలాంటి ఒక ఎమోషన్ వస్తుందో అలాంటి ఎమోషన్ మాత్రం కలుగుతుంది. ఏం జరుగబోతోంది? అనే ఉత్కంఠ కంటిన్యూగా ఉంటుంది. కథ కొత్తగా .. చాలా ఇంట్రెస్టింగా ప్రేక్షకులను ముందుకు తీసుకుని వెళుతూ ఉంటుంది. ఆయన కూడా బాగా చేశారు. ఒక డైరెక్టర్ గా నేను చాలా సంతృప్తిగా ఉన్నాను. ఈ సినిమాలో మొదటి నుంచి చివరి వరకూ ఒక ఎమోషన్ కొనసాగుతూ ఉంటుంది. ఆ ఎమోషన్ కి ప్రేక్షకులు వెంటనే కనెక్ట్ అవుతారు.ఈ సినిమా ఫస్టు ఫ్రేమ్ నుంచి చివరి ఫ్రేమ్ వరకూ ఆసక్తికరంగా అనిపిస్తుంది. నేను దర్శకత్వం చేసేటప్పుడు కూడా అంతగా గమనించలేదుగానీ ఆ తరువాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నప్పుడు చూస్తే ఏ ఫ్రేమ్ లో కూడా ఫీల్ తగ్గలేదు అనిపించింది. అప్పుడు మాత్రం ఒక ఆర్టిస్టుగా గా కూడా నాకు చాలా బాగా అనిపించింది. 'శేఖర్' పాత్ర బిగినింగ్ నుంచి ఒక ఎమోషన్ తో కనిపిస్తుంది. సినిమా అయిపోయి థియేటర్లో నుంచి బయటికి వచ్చిన తరువాత కూడా ఆ పాత్ర మనలను వెంటాడుతున్నట్టుగా అనిపిస్తుంది. రాజశేఖర్ గారి బర్త్ డే ఫిబ్రవరి 4. అన్నీ కలిసొస్తే ఆ రోజున రిలీజ్ చేద్దామని అనుకుంటున్నాము” అని చెప్పుకొచ్చారు.

# 'శ్యామ్ సింగ రాయ్' 17 డేస్ వరల్డ్ వైడ్ కలెక్షన్స్

నేచురల్ స్టార్ నాని నటించిన చిత్రం 'శ్యామ్ సింగ రాయ్'. గత ఏడాది డిసెంబర్ 24న నాలుగు భాషల్లో విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ ని సొంతం చేసుకుంటూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. రాహుల్ సంక్రీత్యన్ కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం థర్డ్ వీకెండ్ కి తన జోరు కాస్త తగ్గించింది. మూడవ వారం ఎంటరైన ఈ మూవీ వరల్డ్ వైడ్ గా 22.48 కోట్ల షేర్ని రాబట్టింది.దీంతో ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎబౌయావరేజ్ మూవీగా నిలిచింది. నాని నటించిన గత చిత్రం 'గ్యాంగ్ లీడర్'తో పోలిస్తే ఈ మూవీ మంచి వసూళ్లనే రాబట్టింది. వీకెండ్స్ లో మంచి వసూళ్లని రాబట్టిన 'శ్యామ్ సింగ రాయ్' వీక్ డేస్ లో మాత్రం ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అంతే కాకుండా ఏపీలో టిక్కెట్ రేట్లని తగ్గించడం వల్ల చాలా వరకు థియేటర్లు మూతపడ్డాయి.దీంతో నిర్మాతే స్వయంగా ఈ మూవీని ఓన్ రిలీజ్ చేశారు. దీంతో బయ్యర్లు కొంత వరకు సేఫ్ అయినట్టుగా తెలుస్తోంది. యుఎస్లో 815 వేల డాలర్ల గ్రాస్ ని రాబట్టింది. ఇక ఈ మూవీ 17 రోజుల్లో సాధించిన వరల్డ్ వైడ్ షేర్స్ ఇలా వున్నాయి.నైజాం : 8 కోట్లు సీడెడ్ : 2.40 కోట్లు ఉత్తరాంధ్ర : 2.10 కోట్లు గుంటూరు : 1.25 కోట్లు



ఈస్ట్ గోదావరి : 1.05 కోట్లు వెస్ట్ గోదావరి : 0.90 కోట్లు కృష్ణా : 1.03 కోట్లు నెల్లూరు : 0.65 కోట్లు రెస్టాఫ్ ఇండియా : 1.70 కోట్లు ఓవర్సీస్ : 3.40 కోట్లు టోటల్ వరల్డ్ వైడ్ షేర్ 22.48 కోట్లు వసూలు చేసింది. అయితే ఈ మొత్తాన్ని బట్టి చూస్తే 'శ్యామ్ సింగ రాయ్' ఎబౌ యావరేజ్ మూవీగా మాత్రమే నిలిచిందని చెబుతున్నారు.

# ప్రభాస్ 'ప్రాజెక్ట్ కె' ఇంట్రెస్టింగ్ అప్ డేట్




'బాహుబలి'తో ప్రభాస్ పాన్ ఇండిమా స్టార్ అయిపోయారు. దీంతో ఆయన నుంచి ఏదైనా సినిమా వస్తోందంటే దేశ వ్యాప్తంగా చర్చజరుగుతోంది. ప్రస్తుతం ప్రభాస్ తన ఇమేజ్ కి తగ్గ ప్రాజెక్ట్ లలో మాత్రమే నటిస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్ కి ఆయన ప్లానింగ్ ఏమాత్రం తగ్గడం లేదు. ప్రస్తుతం నటించిన 'రాధేశ్యామ్' చిత్రీకరణ పూర్తి చేసుకుని రిలీజ్ కి రెడీ అయింది. తాఆజ పరిస్థితుల నేపథ్యంలో సంక్రాంతికి రావాల్సిన ఈ మూవీ రిలీజ్ ని తాజాగా వాయిదా వేసిన విషయం తెలిసిందే.ఇదిలా వుంటే 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీత్ డైరెక్షన్ లో 'సలార్' మూవీ చేస్తున్నారు. కోల్ మైన్ నేపథ్యంలో సాగే ఈ మూవీ పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోంది. ఇటీవల విడుదల చేసిన ప్రభాస్ లుక్స్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. శృతిహాసన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ చిత్రీకరణ ఫైనల్ స్టేజ్ కి చేరుకుంది. ఇదే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు.బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ డైరెక్ట్ చేస్తున్న మైథాలజీ ఫిల్మ్ 'ఆది పురుష్'. ప్రభాస్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ చిత్ర షూటింగ్ పూర్తయి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఈ మూడు చిత్రాలతో పాటు ప్రభాస్ నటిస్తున్న మరో క్రేజీ మూవీ 'ప్రాజెక్ట్ కె'. 'మహానటి' ఫేమ్ నాగ్ అశ్విన్ రూపొందిస్తున్నారు. దీపికా పదుకోన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని సి. అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన అప్ డేట్ ఒకటి బయటికి వచ్చింది. .ఓ మీడియా సంస్థకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చిన చిత్ర నిర్మాత సి. అశ్వనీదత్ 'ప్రాజెక్ట్ కె' గురించి పలు ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు. ఇప్పటికే రెండు షెడ్యూళ్లు పూర్తయ్యాయని అంతా అనుకున్నట్టుగా జరిగితే ఈ నెలాఖరున మూడవ షెడ్యూల్ ప్రారంభిస్తామన్నారు. ఈ షెడ్యూల్ లో అమితాబ్ బచ్చన్ దీపికా పదుకునే పాల్గొన బోతున్నారని తెలిపారు.ప్రభాస్ కోసం హాలీవుడ్ నటులు డైరెక్టర్ లు ఆరా తీస్తున్నారని వెల్లడించి సంచలనం సృష్టించిన అశ్వనీదత్ తాజాగా ఈ మూవీ రిలీజ్ ఎప్పుడు వుంటుందో చెప్పేసి షాకిచ్చారు. పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ మూవీ వచ్చే ఏడాది అంటే 2023లో మే నెలలో ప్రేక్షకుల ముందుకు వస్తుందని స్పష్టం చేయడం ఆసక్తికరంగా మారింది.అత్యంత భారీ స్థాయిలో వైజయంతీ మూవీస్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సీనియర్ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు క్రియేటివ్ హెడ్ గా వ్యవహరిస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ గా ఈ మూవీని దర్శకుడు నాగ్ అశ్విన్ రూపొందిస్తున్నారు. ఈ మూవీ పూర్తయిన తరువాతే సందీప్రెడ్డి వంగ రూపొందించనున్న 'స్పిరిట్'ని తెరపైకి తీసుకొస్తారట.

# అయ్యో కోహ్లి... నీ కంటే ఉమేశ్ యాదవ్ ముందున్నాడు.. పర్లేదులే!



కేప్‌టౌన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరగుతున్న రెండో టెస్టులో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి 79 పరుగులు సాధించి ఒంటరి పోరాటం చేశాడు. దీంతో భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 223 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ చేయగల్గింది. కోహ్లి ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు,1 సిక్స్ ఉంది. ఇన్నింగ్స్ 41వ ఓవర్ వేసిన రబడా బౌలింగ్‌లో.. బౌన్సర్‌ని సిక్స్‌గా కోహ్లి మలిచాడు. కాగా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో ఒకే ఒకే సిక్స్ నమోదైంది. అది కూడా కోహ్లిదే కావడం విశేషం. కాగా ప్రముఖ గణాంకవేత్త మోహన్‌దాస్ మీనన్ నివేదిక ప్రకారం.. 2019 నుంచి టెస్టు క్రికెట్‌లో కోహ్లికి ఇది ఐదవ సిక్స్ కావడం ? గమనార్హం.ఇదే సమయంలో రోహిత్ శర్మ(31), మయాంక్(25),పంత్(18) సిక్స్‌లతో కోహ్లి కన్నా ముందు వరుసలో ఉన్నారు. అంతే కాకుండా టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఉమేశ్ యాదవ్ 11 సిక్స్‌లతో కోహ్లి కన్న ముందుంజలో ఉండడం? గమనార్హం.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190